RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 59 | గుంటూరు | శనివారం, ఏప్రిల్ 27, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12

# ఎవరిని వదలం!



## మరో 18 రోజుల తర్వాత మేం గెలుస్తున్నాం...

## ఒక్కొక్క అవినీతిపరుడ్ని మేం బయటికి లాక్కొచ్చి జరిమానా కట్టేలా చేస్తాం

- నాకోసం 40 మంది ఎర్రచందనం స్మగ్లర్లను దింపారట
- రాజోలులో వారాహి విజయభేరి సభలో పవన్ కల్యాణ్
- జనసేనలో తాను మొదటితరం నాయకుడ్ని అని వెల్లడి
- జగన్ లా వారసత్వం అందుకుని రాలేదని వ్యాఖ్యలు
- తాను ఏ రోజూ డబ్బు కోసం వెంపర్లాడలేదని స్పష్టీకరణ
- ఆత్మగౌరవం కోసం ప్రాణాలైనా వదిలేస్తానని ఉద్ఘాటన
- చెల్లెలి బట్టలపై కామెంట్లు చేసే దిగజారుడు వ్యక్తి ఈ ముఖ్యమంత్రి
- రాజోలు నియోజకవర్గంలో వారాహి విజయభేరి సభ
- సీఎం జగన్ పై విమర్శలు గుప్పించిన పవన్ కల్యాణ్
- వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉండదని వెల్లడి

**రాజోలు**

కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురంలో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి సభకు జనసేనాని పవన్ కల్యాణ్ హాజరయ్యారు. జనసేన పార్టీలో తాను మొదటి తరం రాజకీయ నాయకుడ్ని అని వెల్లడించారు. జగన్ లాగా తాతలు, తండ్రుల నుంచి, 150 సంవత్సరాల నుంచి ఉన్న కాంగ్రెస్ నుంచి వచ్చినవాడ్ని కాదని అన్నారు. ఓ చిన్నపాటి ఉద్యోగి కొడుకునని, ప్రజల అభిమానంతో నటుడిగా ఎదిగానని వెల్లడించారు. 2009లో రాజకీయాల్లోకి వచ్చినా, దాన్ని నిలబెట్టుకోలేకపోయామన్న బాధ ఒకవైపు, రాజకీయాల్లో కొనసాగడం అంత సులభం కాదంటూ వినిపించిన మాటలతో పంతం పట్టి రాజకీయాల్లో కొనసాగానని వివరించారు. ఎవరి ఆసరా లేకపోయినా దశాబ్దకాలంగా పార్టీని నడిపానంటే ప్రజలు ఇచ్చిన బలమే అందుకు కారణమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. "జగన్ వెళ్లిపోయే సమయం ఆసన్నమైంది. శ్రీకాకుళం, విజయనగరం, గోదావరి జిల్లాలు, కోనసీమ, రైల్వే కోడూరు, కడప, రాజంపేట, తిరుపతి... ఎక్కడికి వెళ్లినా వైసీపీ ఓడిపోతుంది, ప్రభుత్వం మారిపోతుందన్న విషయం అర్థమైంది. రాజోలు ప్రాంతం... కోనసీమలోనిది. కొబ్బరిచెట్టును పెద్దకొడుకుగా చూసుకునే నేల ఇది. రాష్ట్ర విభజన సమయంలో అందరి దృష్టి కోనసీమపై ఉంది. కోనసీమ సుభిక్షమైన ప్రాంతం అని తెలంగాణ నాయకులు చెప్పేవారు.

# వైసీపీ మ్యానిఫెస్టోకు అంతా సిద్ధం

- పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం ఏర్పాటు
- మరో జైత్రయాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో మేనిఫెస్టోపై ఫోకస్
- పార్టీ ముఖ్యనేతలతో కలిసి సూచనలు, సలహాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది
- వాటిపై సీనియర్ నాయకుల అభిప్రాయాలను సేకరించి తుదిమెరుగులు దిద్దుతున్నట్లు సమాచారం
- నేటి ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రకటించే అవకాశం



**విజయవాడ,**

ఏపీలో సీఎం జగన్ మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టారు. పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రచారంలో జోరుమీద ఉన్నాయి. అయితే జగన్ ఇప్పటికే మేమంతా సిద్ధం అంటూ దాదాపు 21 రోజుల పాటు దాదాపు 60కి పైగా నియోజకవర్గాల్లో ప్రచారాన్ని ముగించారు. మరో జైత్రయాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో మేనిఫెస్టోపై ఫోకస్ పెట్టారు. ఏప్రిల్ 27, శనివారం ఉదయం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈరోజు పార్టీ ముఖ్యనేతలతో కలిసి సూచనలు, సలహాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వాటిపై సీనియర్ నాయకుల అభిప్రాయాలను సేకరించి తుదిమెరుగులు దిద్దుతున్నట్లు సమాచారం. ఇలా సమావేశం అనంతరం రూపుదిద్దుకున్న హామీలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి



# రైల్వే జోన్ సంగతి ఏమైంది?

- రైల్వే మంత్రిగా ఉండి పియుష్ గోయల్ ఎందుకు రైల్వే జోన్ ఇవ్వలేదు?
- కేంద్రమంత్రి పియూష్ గోయల్ జాగ్రత్తగా మాట్లాడాలి: మంత్రి బొత్స
- విశాఖ రైల్వే జోన్ కు జగన్ ప్రభుత్వం భూమి కేటాయించలేదన్న గోయల్
- రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది
- అడ్డంకులు అన్నీ తొలగించి రైల్వే జోన్ కోసం భూములు అప్పగించాం
- కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సరికాదు

**విశాఖపట్నం**

కేంద్ర మంత్రి పియూష్ గోయల్ నిన్న టీడీపీ అధినేత చంద్రబాబును కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నిధులను ఏపీలో దారిమళ్లించారని... ఇసుక, లాండ్, లిక్కర్

# టీడీపీ కార్యకర్తలపై దాడి చేస్తే, తిరిగి మాపైనే కేసులు పెడతారా.

- అధికార యంత్రాంగం పై ఈసీకీ ఫిర్యాదు చేస్తా.
- పులివెందుల, కడప రౌడీయిజం తీసుకొచ్చారు.
- గతంలో నా భార్యపై, ప్రస్తుతం నా కోడలిపై దాడికి పాల్పడ్డారు.
- మీడియా సమావేశంలో "పులివర్తి నాని.



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ కార్యకర్తలపై దాడి చేస్తే ఆర్వో ఫిర్యాదుతో మాపైనే కేసులు పెట్టారని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడారు. చంద్రగిరిలో కులమతాలకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు మధ్య ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గొడవలు సృష్టిస్తున్నారు. నామినేషన్ ను 25న దరఖాస్తు చెస్తామని ఆర్డీవో కు ముందుగా చెప్పడం జరిగింది. వైసీపీ వాళ్ల గురించి అడిగితే 24 అని చెప్పారు. మళ్లీ 25 న మేము అనుకున్న సమయాన్నే వాళ్లు అడిగారు. మాకంటే అరగంట ముందు వైసీపీ వాళ్ళు దరఖాస్తు చేసుకున్నారు. నామినేషన్ రోజు చంద్రగిరి నాగాలమ్మ ఆలయాన్ని వైసీపీ రంగులతో ముంచెత్తారు. నూర్ జంక్షన్ దగ్గర విపరీతమైన శబ్దంతో పార్టీ పాటలతో ఇబ్బంది పెట్టారు. చంద్రగిరి ప్రశాంతంగా ఉండాలని తలొగ్గాం. ఆర్డీవో కార్యాలయం ఎదుట తొండవాడ వైసీపీ సర్పంచ్ కొడుకు టీడీపీ జెండాను కాళ్లతో తొక్కడం జరిగింది. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మాపై రాళ్లు దాడి చేశారు. ఆధారాలు ఉన్నాయి. ఎమ్మెల్యే వాహనాన్ని జెండాలతో కొట్టడం జరిగిందని ఆరోపించారు. నా కోడలు నామినేషన్ సందర్భంగా అక్కడి వస్తే మూకుమ్మడిగా దాడికి యత్నించారు. చిత్తూరు రౌడీయిజం అని అంటున్నారు. చిత్తూరు చాలా ప్రశాంతమైన జిల్లా... పులివెందుల, కడప రౌడీయిజాన్ని తీసుకు వచ్చింది ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కాదా? అని పులివర్తి నాని ప్రశ్నించారు.పదే పదే నాన్ లోకల్ అంటున్నావు. పాకాల మండలం, పులివర్తివారిపల్లె నా సొంత గ్రామం. నీ అరాచకాలు బయటపడటంతో ఓటమి తప్పదని భావించి ఒంగోలుకు పరారయ్యావు. ప్రకృతి వనరులు దోచుకుని మకాం మార్చావు. అక్కడి 10వేల ఎకరాల వాక్ పిన్ భూములు, రామయ్యపట్నం గంజాయి, డ్రగ్స్, గెలాక్సీ క్వారీలు దోచుకోవడానికి వెళ్లావు. ఇక్కడ ఎర్రచందనం, ఇసుక, మట్టి, మఠం భూములు పూర్తిగా స్వాహా చేశావు. సెంటు భూమి లేకుండా ఒంగోలుకు వెళ్లి పోటీ చేస్తున్నావు. మరి నీది ఏ నియోజకవర్గం అని పులివర్తి నాని నిలదీశారు. గతంలో నాపై భార్యపై , ప్రస్తుతం నా కోడలు పై దాడికి పాల్పడ్డావు. చంద్రగిరిలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా, మాపై నింద మోపుతున్నారు గెలిచినా, ఓడినా నీతి నిజాయితీ గా ఉంటాను.తప్పు చెస్తే ప్రజల సమక్షంలో నిలదీయండి. ఎమ్మెల్యే కారణంగా దెబ్బతిన్న వైసీపీ నాయకులు చాలా మంది ఉన్నారు. నేను ఎవరితోను అలా ప్రవర్తించను. అధికార యంత్రాంగం వైసీపీ పని చేస్తుంది. నిన్న జరిగిన ఘటన ను ఆధారాల తో పాటు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తానని పులివర్తి నాని అన్నారు.

# సంపాదకీయం

## జల సంక్షోభం..

మన దేశంలో ఎన్నికల పండుగ వచ్చింది. పార్టీల నాయకులు ఓట్లు, సీట్లు అధికార దాహంలో బిజీ బిజీగా ఉన్నారు. ప్రజలు ఐదేళ్లకోసారి వారి అధికార దాహార్తిని క్రమం తప్పకుండా తీర్చుతున్నారు. కానీ ప్రజలకిచ్చిన హామీలు, సురక్షిత జల దాహార్తిని తీర్చడంలో మూడు అడుగులు ముందుకేస్తే! ముప్పైఅడుగులు వెనక్కేసినట్లు తాగు నీటి కొరతతో విలవిలలాడుతున్నారు జనం. వేసవి ప్రారంభంలోనే నీటి కొరత భయపెడుతుంది. దేశవ్యాప్తంగా 150 ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిలువలు వాటి పూర్తి నిలువ సామర్థ్యంలో 38 శాతానికి పడిపోయాయి. ఇది గత దశాబ్ద కాలపు సగటు కంటే తక్కువ కావడం ఆందోళన కలిగిస్తుంది.

అధికార దాహం.. తీరని జల దాహం!

నేడు మన దేశంలో ఎన్నికల పండుగ పార్టీ(నాయకు)లు ఓట్లు, సీట్లు అధికార దాహంలో బిజీ బిజీగా ఉన్నారు. ప్రజలు ఐదేళ్లకోసారి వారి అధికార దాహార్తిని క్రమం తప్పకుండా తీర్చుతున్నారు. కానీ ప్రజలకిచ్చిన హామీలు, సురక్షిత జల దాహార్తిని తీర్చక పోవడంతో తాగు నీటి కొరతతో జనం విలవిలలాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడులతో కూడిన దక్షిణాదిలో 42 ప్రధాన రిజర్వాయర్ల నిలువ సామర్థ్యం 53.334 బీసీఎం. కానీ ప్రస్తుతం 12.287బీసీఎం ల నీరు ఉంది. వాటి పూర్తి సామర్థ్యంలో ఇది 23% మాత్రమే. నిరుడు ఇదే సమయంలో( 39% ), పదేళ్ల సగటులో( 32) శాతం పోలిస్తే ఈ ఏడాది వాటిలో జలాలు తగ్గినాయి. కర్ణాటక రాజధాని బెంగళూరు నేడు నీటి కొరతతో అల్లాడిపోతుంది. తాగునీటి ఎద్దడి మూలంగా ఎన్నికల ప్రచారానికి వెళ్తే ప్రజలు నిలదీస్తారని భయంలో పార్టీలు ప్రచారానికి వెళ్లడం లేదు.తెలంగాణ రాష్ట్రంలో.. చుట్టూ జీవనదులు ప్రవహిస్తున్నా గొంతు తడుపుకోవడానికి కష్టాలు పడుతున్నారు.సుదూర ప్రాంతాల్లోని పట్టణాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని అందిస్తున్నా కృష్ణా నది పక్కనే ఉంటున్న వేలాది మంది ప్రజల గొంతు మాత్రం తడవడం లేదు. కృష్ణా నది ఎగువ ప్రాంతమైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాజెక్టులలో సరిపడా నీళు ఉన్నా.. దిగువ ప్రాంతాల ప్రజలు తాగునీటి కొరకు ఇబ్బందులుపడుతున్నారు. వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ కూత వేటు దూరంలో ఉన్న కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలకు తాగునీరు అందడం లేదు. నది సమీప ప్రజలకు ఆందోళనలో ఉన్నారు. బోరు బావులు, జలాశయాలు అడుగంటి పోతున్నాయి. ప్రాజెక్టులలో నీటి కొరత, వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రంలోని ఆయా ప్రాజెక్టుల పరిధిలోని జిల్లాలో జూరాల ప్రాజెక్టు కింద గద్వాల, వనపర్తి, శ్రీశైలం కింద నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్ నగర్, నారాయణపేట, వికారాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో మే లో తాగునీటి సమస్య రానుంది. నాగార్జున్ సాగర్ నుంచి హైదరాబాద్, నల్గొండకు ఇబ్బంది రానుంది. పాలేరు కింద మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు జల సమస్య రానుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద ఇబ్బందులు తప్పకపోవచ్చు. వర్షాలు పడకపోవటమే నీటి ఎద్దడికి కారణం.

ఇలా ఉండగా మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్రంలో 23 వేల 900వందల ప్రదేశాలకు ప్రస్తుతం తాగునీటి సరఫరా జరుగుతున్నది. నిర్వహణ ఇబ్బందుల నేపథ్యంలో ప్రతిరోజు 600 నుంచి 800 గ్రామాలకు తాగు నీటికి ఇక్కట్లుపడుచున్నారు. రాష్ట్రంలో సురక్షిత జలాల నిర్వహణకు కేంద్ర బిందువైన "మిషన్ భగీరథ" పథకానికి ప్రధానంగా లీకేజీ, పైప్లైన్ల నిర్మాణం, నిర్వాహణ నాణ్యంగా లేకపోవటం, నల్లాల ఏర్పాటు సైతం సరిగా జరగకపోవడంతో కష్టాలు తప్పడం లేదు. వీటిని సరి చేసి తక్షణమే ఆయా జిల్లాలలో ఎద్దడి తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. ఈ వర్షాభావ స్థితిలో ఆదిలాబాద్, ములుగు, ఖమ్మం, కొమరం భీం, నారాయణపేట, నాగర్ కర్నూల్ తదితర జిల్లాలలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఈ విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లకు, ఉద్యోగులకు రెండు నెలల పాటు సెలవులు రద్దు చేసింది. సమస్య ఉన్న చోట వెంటనే పరిష్కరించాలి.

ప్రపంచవ్యాప్తంగా భూగర్భ జలాలను అవసరాలకు మించి మితిమీరి వాడు కుంటున్న జాబితాలో భారత్ అగ్రస్థానంలో ఉంది. జలవినియోగంలో తగు జాగ్రత్తలు, పొదుపు పాటించకపోతే భవిష్యత్తులో పెనుముప్పు పొంచి ఉంది. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి. నగటు నీటి లభ్యత గణనీయంగా తగ్గుతున్నందున సమగ్ర సమాచారంతో జలవనరుల సంరక్షణకు పూనుకుంటేనే భావితరాలకు మంచిది. లేకుంటే ముందు తరాల జీవనం ప్రశ్నార్థకమవుతుంది. నీరు సకల జీవరాశులకు ప్రాణాధారం. ప్రతి నీటి చుక్కను నిల్వ చేసుకుంటూ, వర్షపు నీరు వృధా కాకుండా చూడాలి. చెక్ డ్యామ్ నిర్మించి, భూగర్భ జలాలను పెంచాలి. సహజ సిద్ధ జలవనరులైన సరస్సులు, చెరువులు, నదులు వర్షం నీటితో కలకల్లాడేలా చూసుకోవాలి. వర్షపు నీటిని వృథాగా వదిలితే.. అవి ఉప్పుసముద్రం పాలే అనే సోయితో పాలకులు తక్షణమే తగు చర్యలు తీసుకోండి..

# తెలంగాణ సాధనలో తెరాస పాత్ర సింహావలోకనం

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఏప్రిల్ 27 మరిచి పోలేని రోజు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా తె.రా.స పార్టీ ఆవిర్భవించిన రోజు. ఆనాడు కేసీఆర్ మరి కొందరి భాగస్వామ్యంతో తె.రా.స ఉద్యమ పార్టీ ఏర్పాటు జరగక పోతే, నేటి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల చిర కాల వాంచితంగానే మిగిలి పోయి ఉండేదేమో. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తొలి దశలో ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమం స్వార్థ ప్రయోజనాల కారణంగా చల్లారి పోగా, మలి దశ ఉద్యమం కేసీఆర్ సమర్థ నాయకత్వం, వ్యూహాత్మక ఎత్తుగడలు, ప్రణాళికా బద్ధమైన కార్యక్రమాలు, రాజకీయ జేఏసీ ఏర్పాటు, ఉద్యోగ, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు, గ్రామ గ్రామాన ఉద్యమ రూపాలు, ప్రధానంగా ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని కల్పించిన నేపధ్యం వెరసి లక్ష్య సాధనకు దోహదం అయింది. తొలిదశ తెలంగాణ ఉద్యమం, మలిదశలో తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ప్రారంభించిన కార్యక్రమాలు కేసీఆర్ పై తొలగని ప్రభావం చూపాయి. 2001లో కొత్తగా ఉత్తరాఖండ్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ఏర్పాటు నేపధ్యం తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాల గురించి చర్చలకు తెర లేపాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యమకారులతో ఏర్పాటుచేసిన సమావేశాల్లో రాష్ట్ర సాధన ఉద్యమం గురించి కేసీఆర్ విస్తృతంగా చర్చించారు. ఫలితంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటుచేయాలన్న ఆలోచనను బలపరిచాయి. ఫలితంగా, 2001 ఏప్రిల్ 27 న కల్వకుంట్ల చంద్రశేఖరరావు అప్పటి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి పదవికి, శాసనసభా సభ్యత్వానికి, తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, తన ఆలోచనలతో ఏకీభవించిన కొందరు నాయకులతో కలిసి తెరాసను ఏర్పాటు చేశారు. నిజాం మనుమరాలు సలీమా బాషా (అస్మత్ బాషా కుమార్తె), ఆమె కుమార్తె రఫత్‌షా ఆజంపురాలు తెలంగాణకు మద్దతు ప్రకటించారు. పాతబస్తీలోని ముస్లిం వర్గాలు తెలంగాణకు వ్యతిరేకం కాదని అన్నారు. 2001 ఏప్రిల్ 27న కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశ్యంలో టీఆర్?ఎస్? పార్టీ పురుడు పోసుకుంది. సుదర్శన్ రావు, నాయిని నర్సింహారెడ్డి, హన్మంతరావు, గాదె ఇన్నయ్య, వి. ప్రకాశ్ , నిమ్మ నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, గొట్టె భూపతి, మందాడి సత్యనారాయణరెడ్డి, హరీశ్ రావు తదితరులు ఆనాటి కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉన్నారు. సుమారు ఏడాదికి పైగా జలదృశ్యం లోనే టీఆర్ ఎస్ పార్టీ కార్య కలాపాలు సాగాయి. 2001 మే 17న కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగ సభ ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో పెను మార్పులకు బీజం వేసింది. జేఎంఎం చీఫ్ , అప్పటి జార?ండ్ సీఎం శిబూ సోరెన్ ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొన్ని రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి కార్యకలాపాలు నందినగర్ , హైదరాబాద్ లోని కేసీఆర్ నివాసానికి మారాయి. ఆరు నెలల తర్వాత ఎమ్మెల్యే కాలనీలోని మాజీ మంత్రి వేదంతరావు ఇంటికి పార్టీ కార్యాలయాన్ని మార్చారు. 2004లో వైఎస్ ప్రభుత్వం బంజారాహిల్స్ రోడ్? నంబర్? 12లో ప్రస్తుతం తెలంగాణ భవన్? ఉన్న స్థలాన్ని టీఆర్ఎస్ కు కేటాయించింది. రేకుల షెడ్డు వేసి టీఆర్?ఎస్? పార్టీ ఆఫీసు నిర్మాణాన్ని ప్రారంభించారు. 2006లో తెలంగాణ భవన్ ను ప్రారంభించారు.

పార్టీకి సైద్ధాంతిక భూమిక కల్పించడం దగ్గర్నుంచి కార్యాచరణను నిర్దేశించడం వరకు , తెలంగాణ సమాజాన్ని, దేశ రాజకీయ వ్యవస్థ స్వభావాన్ని లోతుగా అధ్యయనం చేసి, అర్థం చేసుకుని, తెలంగాణ ఉద్యమ వ్యూహానికి రూపకల్పన చేశారు కేసిఆర్. స్ట్రీట్ ఫైట్ స్థానంలో స్టేట్ ఫైట్ ఉండాలని భావించి , అందుకు వాహకంగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్ )ని ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దారు. 2004 లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు పెట్టుకుని, టిఆర్ఎస్ 26 మంది ఎమ్మెల్యేలను, 5 మంది ఎంపిలను గెలుచుకుంది. తద్వారా శాసనసభ, లోకసభలలో స్థానాలను పొందింది. టిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ కేంద్ర మంత్రిగా కొంతకాలం పనిచేశారు. కొంతకాలం పోర్ట్‌ఫోలియో లేకుండా కూడా కొనసాగారు. 2006 లో తన మంత్రిత్వ శాఖకు రాజీనామా చేశారు. సెప్టెంబర్ 2006 లో కెసిఆర్ కరీంనగర్ లోక్ సభ స్థానానికి రాజీనామా చేసి ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిచారు. ఏప్రిల్ 2008 లో, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించి, రాష్ట్ర ప్రభుత్వం నుండి వైదొలిగారు. కానీ, ఈ ఉప ఎన్నికలో టిఆర్ఎస్ 7 ఎమ్మెల్యే, 2 లోక్ సభ స్థానాలను మాత్రమే నిలుపుకో గలిగింది. 2009 ఎన్నికలలో టిడిపి పొత్తుతో టిఆర్ఎస్ 10 ఎమ్మెల్యే సీట్లు, 2 ఎంపి సీట్లు మాత్రమే గెలుచుకో గలిగింది. తెలంగాణ రాష్ట్ర సమితి 2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు, నాటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కరీంనగర్‌లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని ప్రకటింప జేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని చేర్చడం, యూపీఏ కనీస ఉమ్మడి ప్రణాళిక (కామన్ మినిమమ్ ప్రోగ్రాం)లో తెలంగాణ అంశం చేర్చడంలో టీఆర్ఎస్ విజయం సాధించింది. తెలంగాణకు అనుకూలంగా దాదాపు 36 పార్టీలు లేఖ ఇవ్వడంలో ఢిల్లీ వేదికగా టీఆర్ఎస్ పార్టీ కృషి చేసింది. "కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో'' అంటూ కేసీఆర్ నవంబర్ 29, 2009 న, కేసిఆర్ నిరవధిక నిరాహార దీక్షను చేపట్టారు. ఆయన దీక్షతో తెలంగాణలో ఉద్యమం ఉధృతం అయింది. డిసెంబర్ 7 న అఖిలపక్ష సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. దీంతో దిగివచ్చిన యూపీఏ2 ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు దిశగా ప్రక్రియ ప్రారంభిస్తామంటూ 2009 డిసెంబర్ 9న ఒక ప్రకటన చేసింది. కానీ, కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి నిరసనలు వెల్లువెత్తడంతో డిసెంబర్ 23న ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. తెలంగాణ ఏర్పాటుపై అందరి అభిప్రాయాలను సేకరించేందుకు శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది.తెలంగాణ జెఏసి, అనేక సంస్థలు, ప్రొఫెసర్ కోదండరం దాని ఛైర్మన్‌గా టిజెఎఎస్ ప్రారంభించిన పలు ఆందోళనలు, నిరసనలలో టిఆర్ఎస్ గ్రామస్థాయి నుండి చురుకుగా పాల్గొన్నారు. ఈ రాజకీయ ఐక్య కార్యాచరణ కమిటి ప్రత్యేక తెలంగాణ కోసం కేంద్రంపై ఒత్తిడిని తీవ్రం చేసింది. 2010 డిసెంబర్ 16న వరంగల్‌లో టీఆర్ఎస్ తలపెట్టిన మహా గర్జనకు 20 లక్షల మంది హాజరు అయ్యారు. శ్రీకృష్ణ కమిటీ నివేదిక సమర్పణ తర్వాత 2011 జనవరి నుండి టీఆర్ఎస్ అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో భాగంగా 2013 అక్టోబర్‌లో తెలంగాణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2014 ఫిబ్రవరి 18న లోక్‌సభ, 20న రాజ్యసభ ఆమోదం తెలిపింది. మరో వైపు 2014 ఏప్రిల్‌లో సాధారణ ఎన్నికలు జరుగగా, మే 16న ఫలితాలు వచ్చాయి. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను టీఆర్ఎస్ 63, 11లోక్‌సభ స్థానాలను గెలుపొందింది. దీంతో తెలంగాణలో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావంతో పాటు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. 2018 డిసెంబరు 7 న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 స్థానాల్లో గెలుపొంది ఘనవిజయం సాధించి, డిసెంబరు 13 గురువారం మధ్యాహ్నం 1:25 నిమిషాలకు రాజ్ భవన్‌లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. మలి సారి పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా పార్టీని స్థాపించిన ఉద్యమ నేత కేసీఆర్ రెండు సార్లు అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా స్వయం పాలనా పగ్గాలు చేపట్టారు. తెలంగాణలోని సంఘాలు, విద్యార్థులు, రాజకీయ నేతల సహాయంతో ఉధృతంగా ఉద్యమం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన టీఆర్?ఎస్, ఎన్నో ఆటుపోట్లను చవిచూసింది. ఎందరో పార్టీని వీడి వెళ్లారు. ఎందరో చేరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత పూర్తి స్థాయి బలమైన రాజకీయ పార్టీగా మారింది. కేసీఆర్ నేతృత్వంలో ప్రస్తుతం భారతీయ రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని, రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తూ , ఇటీవలి సాధారణ ఎన్నికల్లో ఓటమిని చవి చూసి, అధికారాన్ని కోల్పోయి, ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ, గడ్డుకాలంలో కొట్టుమిట్టాడు తున్నది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# పశు ఆరోగ్యంతోనే మానవాళి సమగ్రాభివృద్ధి !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ పశువైద్య దినోత్సవం-2024 నినాదంగా "పశువైద్యులు అవసరమైన ఆరోగ్య కార్యకర్తలు (వెటర్నరేనియన్స్ ఆర్ ఎసెన్షియల్ హెల్త్ వర్కర్స్)" అనే అంశాన్ని ఎన్నుకొని ప్రపంచ దేశాలు ఏప్రిల్ మాస చివరి శనివారం, అనగా ఏప్రిల్ 27, 2024న పలు ప్రజాప్రయోజన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మానవ ఉపయుక్త జీవకోటి ఆరోగ్య పరిరక్షణలో పశు వైద్యులు అమూల్యమైన సేవలు అందిస్తూ మానవాళి శారీరక, మానసిక, సమాజ శ్రేయస్సుకు దోహదపడుతున్నారని ప్రజానీకం తెలుసుకోవాలి. పశువైద్యుల సేవలు పరోక్షంగా ప్రజారోగ్య సంరక్షణ, ఆహార భద్రత, పర్యావరణ పరిరక్షణ, సామాజిక భద్రత, జీవావరణ వ్యవస్థ,ఔషధాల ఉత్పత్తి, బయోమెడికల్ పరిశోధనలు, గ్రామీణాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, జీవ వైవిధ్య పరిరక్షణ, జునోటి వ్యాధుల చికిత్సలు లాంటి అంశాలకు ఊతం ఇస్తున్నారు. పశు వైద్య వృత్తి నిపుణులకు పౌర సమాజం తగిన గుర్తింపు ఇవ్వకపోవడం విచారకరమే కాదు ఆక్షేపణీయం కూడా.

పశు వైద్యుల నిబద్ధత ప్రశంసనీయం:

1761లో తొలిసారి ఫ్రాన్స్‌లో పశువైద్య పాఠశాల నెలకొల్పడం జరిగింది. 1863లో ఆచార్య జాన్ గంఘీ చొరవతో ఎడిన్‌బర్గ్‌లో ప్రథమ 'ప్రపంచ పశువైద్య కాంగ్రేస్' ఏర్పాటు చేయబడింది. 1959లో "ప్రపంచ పశువైద్య సంఘం" ఏర్పాటు కావడం, 2000ల నుంచి "ప్రపంచ పశువైద్య దినం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. పశువైద్య వృత్తిలో విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలకు 2008 నుంచి "ప్రపంచ పశువైద్య అవార్డు" ప్రదానం చేయడం ఆచారంగా మారింది. ప్రజారోగ్య వైద్యుల కన్న పశువైద్యుల వృత్తి, నిబద్ధత ప్రశంసనీయం. రోగి వైద్యుడికి తమ సమస్యను, అనారోగ్య ఇబ్బందులను వివరిస్తాడు, కాని నోరులేని పశువులు తమ ఇబ్బందులను చెప్పలేవు. అయినప్పటికీ ఆ జంతువుల నిశ్శబ్ద భాషను తెలుసుకొని నిస్వార్థంగా సత్వర ఉపశమన వైద్యం చేయడం హర్షదాయకం. జంతువుల గాయాలు, రోగాలను పసిగట్టి తగు వైద్యం చేయడంలో పశువైద్యులు చూపే విజ్ఞత, విషయపరిజ్ఞానం ప్రశంసనీయం.

భారత్‌లో పశువైద్య సదుపాయాలు:

భారత్‌లో అనేక ప్రైవేట్, ప్రభుత్వ రంగాలు అందించే పశువైద్య ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉండడం సంతోషదాయకం. భారత సమాజం అనాదిగా సాగు జంతువులు, పశువులతో మమేకమై జీవితాలను గడుపుతున్నారు. పశువు లేదా జంతువు, యజమాని, పశువైద్యుల మధ్య విడదీయరాని సంబంధం ఉండాలి. పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, గుడ్ల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉన్నది. పశువైద్య సదుపాయాల కొరత, పశువైద్య నిపుణుల కొరత, పెట్టుబడుల్లో కోత, డిజిటలైజేషన్‌కు అనుగుణంగా అప్‌డేట్ కావడంలో మందగమనం లాంటి పలు పశు వైద్య సమస్యలు భారతాన్ని పట్టి పీడిస్తున్నాయి. నేడు దేశవ్యాప్తంగా దాదాపు 55,000 పశువైద్యుల కొరత వెంటాడుతున్నది. దేశంలో 31 శాతం పశువైద్యశాలల్లో అవసర సదుపాయాలు ఉన్నట్లు, 40 శాతం పశు వైద్యులు అత్యవసర చికిత్స విభాగంలో నైపుణ్యాలు కలిగిలేరని తేలింది. 2025 నాటికి పశువైద్య మార్కెట్ మరో 7.5 శాతం వరకు పెరగవచ్చని అంచనా వేస్తున్నారు.

ముఖ్యమైన పెంపుడు జంతువులు:

వెటర్నరీ కోర్సులు జంతు ప్రేమికులకు సరైనవిగా అందుబాటులో ఉన్నాయి. అభిరుచి కలిగిన ఔత్సాహికులు పశువైద్య కోర్సులు పూర్తి చేసి వృత్తికి పరిపూర్ణ న్యాయం చేయవచ్చు. భారతదేశంలో గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులు, కుందేళ్లు, పిల్లులు, కుక్కలు, గుర్రాలు, కోళ్లు మొదలగునవి సాదు జంతువులుగా గ్రామీణ, పట్టణ ప్రజల జీవితాలతో విడదీయరాని బంధాన్ని పెనవేసుకున్నాయి. సాదు జంతువుల్లో ప్రధానమైనదిగా కుక్కలు వస్తాయి. భారత కుటుంబాల్లో 34 శాతం వరకు కుక్కలు, 20 శాతం వరకు పిల్లులు సాదు జంతువులుగా పెరుగుతున్నాయి. దాదాపు 41 శాతం వరకు కుటుంబాల్లో సాదు జంతువులు లేవని తెలుస్తున్నది. నేడు భారతవ్యాప్తంగా 30 మిలియన్లకు పైగా పెంపుడు కుక్కలు ఉండగా, వీధి కుక్కల బెడద ప్రజలను వెంటాడుతున్నది.

మూగజీవాలకు ఆరోగ్య గొడుగు పడదాం:

విశ్వాసానికి మారు పేరైన పెంపుడు జంతువులు కొన్ని కుటుంబాల్లో సభ్యులుగా మారిపోయినప్పటికీ, వాటి నుంచి సంక్రమించే జునోటిక్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి. పెంపుడు జంతువులను తరుచుగా వైద్యుల వద్దకు తీసుకెళ్లడం, పరిశుభ్రతపైప్రత్యేక శ్రద్ధ వహించడం, టాయిలెట్ మ్యాట్స్/లిట్టర్ బ్యాక్సులను దూరంగా పెట్టడం, ఆ ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం, అవసరమైతే సంతానం కలుగకుండా ఆపరేషన్ చేయించడంతో లాంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రాణాంతర ఇన్ఫెక్షన్లు సోకవు. నోరులేని జంతువులకు ఆరోగ్య భాగ్యాలను కల్పిస్తూ ప్రాణం పోస్తున్న పశువైద్యులను ఈ రోజున ఘనంగా సన్మానించుతుందాం, జంతువుల పరిరక్షణకు కంకణబద్ధులం అవుదాం. పశుసంపదలు గ్రామీణ ప్రజల జీవనాధార పునాదులని, వ్యవసాయానికి అనుబంధంగా పశు సంపదలు రైతులకు ఆర్థిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని, పాడిపశువులు గ్రామీణ కుటుంబాల్లో ఆదాయ మార్గాలని తెలుసుకొని వాటి ఆరోగ్య పరిరక్షణలో పశువైద్యులను పాత్రులను చేద్దాం, కృతజ్ఞతలు సమర్పిద్దాం.

# ఫెయిల్ జీవితం ముగిసినట్టు కాదు...!

తెలంగాణలో ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలు ఇలా వెలుబడ్డాయో లేదో క్షణాల్లోనే ఆరుగురు ఆత్మహత్యలకు పాల్పడగా, మరొకరు ఫలితాలకు కొన్ని గంటల ముందు.. ఫెయిల్ అవుతానన్న భయంతో మరో విద్యార్థిని ఫలితాలకు ముందు రోజు ఆత్మహత్య చేసుకుంది. ఉదయం ఫలితాలు వెలువడగా తీరా చూస్తే ఆమె 401 మార్కులతో పాస్ అయింది. విద్యార్థుల ఆత్మహత్యలు. ప్రభుత్వాలు అంగీకరించవలసిన భారీ సంక్షోభం.. ఈ పసికూనల ఆత్మహత్యలు విద్యార్థి లోకంలో మరొకసారి ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గడచిన దశాబ్ద కాలంగా తెలుగు రాష్ట్రాల్లోనూ ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా సంభవిస్తున్న ఆత్మహత్యల్లో ఎనిమిది శాతం విద్యార్థులవే ఉండటం ఆందోళన కలిగించే అంశం. చక్కగా చదువుకుని వివిధ వృత్తుల్లో స్థిరపడి దేశానికి మానవ వనరుల సంపదగా మారాల్సిన విద్యార్థులు అర్థాంతరంగా ప్రాణాలు తీసుకోవడంపై సమాజంలోని అన్ని వర్గాలు ఆలోచించాల్సిన తరుణం...గతంలో సావిత్రీబాయి మరియు జ్యోతిరావ్ పూలే, భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, పెరియార్, నారాయణ్ గురు వంటి సంఘ సంస్కర్తలు ప్రజలను అణచివేత నుండి విముక్తి చేయడానికి విద్యను ఒక సాధనంగా ఉపయోగించుకోగా, నేడు సమాజం తరువాతి తరాన్ని పౌరులుగా తయారు చేసేందుకు, రాష్ట్రాలు తమ భావజాలాన్ని నిలబెట్టుకోవడానికి విద్యను ఒక సాధనంగా వాడుతున్నాయే తప్ప భవిష్యత్తులో జరిగే భారీ ముప్పును గుర్తించలేకపోతున్నాయి. ప్రభుత్వాలు, పౌర సమాజం విద్యార్థుల ఆత్మహత్యలను దేశ విద్యా వ్యవస్థ తీవ్రమైన సంక్షోభానికి సూచికగా చూడటం ప్రారంభించాల్సిన సమయం ఆసన్నమైంది.

భారతదేశ జనాభాలో 25 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు 53-54 % మంది ఉన్నారు. మరో ముఖ్యమైన ఆందోళన ఏమిటంటే నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం భారతదేశంలో ప్రమాద మరణాలు, ఆత్మహత్యలు (ఏడీఎస్ఐ) నివేదిక, 2020 ప్రకారం, దేశంలో సుమారు 8.2% మంది విద్యార్థులు ఆత్మహత్యలకు బలవుతున్నారు ప్రతి 42 నిమిషాలకు ఒక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు, అంటే ప్రతిరోజూ 34 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒక అంచనా ప్రకారం, ఒక ఆత్మహత్య కారణంగా మన దేశంలో 60-90 మంది ఇతరులు ప్రభావితమవుతారు. దీన్ని తీవ్ర సంక్షోభంగా సామాజిక సమస్యగా గుర్తించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. గుర్తించడానికి ఈ గణాంకాలు సరిపోవా? భారత్‌లో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ అనే విషయం తెలిసిందే. అయితే రైతుల కంటే ఎక్కువగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2020లో రైతుల కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆత్మహత్యలతో చనిపోయారు, 2020లో ఆత్మహత్య చేసుకున్న వారిలో 8.2% మంది విద్యార్థులు ఉండగా, 7% మంది రైతులు, ఉన్నారు, అయినప్పటికీ భారతదేశంలో రైతుల ఆత్మహత్యలు సంక్షోభంగా విస్తృతంగా గుర్తించబడుతున్నప్పటికీ, విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువగా కబ్జాకు గురవుతున్నయి. ఈ వ్యవహారంపై కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడ సీరియస్‌గా దృష్టిపెట్టాలని పార్లమెంట్ స్థాయీ సంఘం కోరింది. రైతుల మరణాలను జాతీయ సంక్షోభంగా భావిస్తున్నామని, విద్యార్థుల మరణాలపై కూడా ఆ స్థాయిలో కలవరపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపినప్పటికీ ప్రభుత్వాలలో చలనం లేకపోవడం బాధాకరం. 19 నుంచి 29 ఏళ్ల లోపు వయస్సు వారిలో ప్రాణాలు తీసుకోవాలనే ఆలోచనలు ఎక్కువగా ఉండటం భవిష్యత్తుకు ప్రమాద ఘంటికలు సూచిస్తున్నాయి. మేధావులు, ప్రభుత్వాలు దీర్ఘకాలంగా రైతుల ఆత్మహత్యలను భారతదేశ వ్యవసాయ సంక్షోభంతో ముడిపెట్టారు, కానీ ముక్కు పచ్చలారని విద్యార్థుల ఆత్మహత్యల విషయంలో మాత్రం అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు తప్ప నిశితంగా పరిశీలించడం లేదు.

నేటి సమాజంలో విద్యార్థులు చిన్న తప్పిదాలకు, అపజయాలకు, అతిగా ఊహించుకొని పరీక్షల్లో ఫెయిల్ అయితే ఇక జీవితమే లేదన్నట్టుగా భయపడి మంచి భవిష్యత్తు ఉన్న జీవితాన్ని మధ్యంతరంగానే ముగించేస్తున్నారు, నవ మాసాలు మోసి, పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను కాదనుకొని, క్షణికావేశంలో తీసుకుంటున్న ఈ అపరిపక్వ నిర్ణయాలు తల్లిదండ్రులను జీవిత కాలం పాటు బాధిస్తుంటాయనే విషయాన్ని పిల్లలు ఆలోచించాలి, ఈ ప్రపంచంలో నూటికి 60 శాతం మంది తమ జీవిత కాలంలో ఏదో ఒక పరీక్షల్లో ఫెయిల్ అయిన వాళ్లేనన్న విషయం తెలుసుకోండి, ముఖ్యంగా అకాడమిక్‌లో సక్సెస్ అయిన వాళ్ళు జీవితంలో సక్సెస్ కాలేకపోతున్నారు, విద్యాపరంగా ఫెయిల్ అయిన వాళ్లు జీవితంలో ఎక్కువగా రాణిస్తున్నట్లు మనందరికీ తెలిసిందే, అలాగే విద్యాపరంగా ఎదురుదెబ్బలు తిని విజయవంతమైన ప్రసిద్ధ వ్యక్తులలో థామస్ ఎడిసన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, ఓప్రా విన్ఫ్రే, వాల్ట్ డిస్నీ ఉన్నారు. ఈ వ్యక్తులలో ప్రతి ఒక్కరు విద్యాపరమైన సవాళ్లు లేదా వైఫల్యాలను ఎదుర్కొన్నారు, కానీ చివరికి కృషి, సృజనాత్మకత ద్వారా వారి సంబంధిత రంగాలలో విజయం సాధించారు. మన పిల్లలకోసం స్వర్గం లాంటి విద్యాసంస్థలను తయారు చేయలేకపోయినా.. కనీసం వాటిని మృత్యు కేంద్రాలుగా మార్చకుండా ప్రభుత్వాలు చేయాలి, విద్యా వ్యవస్థ నిర్మాణాత్మక అంశాలపై లోతైన ఆత్మపరిశీలన అవసరం. విద్యా వ్యవస్థని సంస్కరిస్తూ విద్యార్థుల ఆత్మహత్యలు ఒక సంక్షోభమని గుర్తించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మన సమిష్టి బాధ్యత. అలా చేయడంలో విఫలమైతే, విద్యావ్యవస్థ వారిని విఫలం చేసినందున, వారి జ్ఞాపకాలను పాతాళంలోకి నెట్టివేసి, విద్యార్థుల మృతదేహాలపై భారతీయ సమాజం నిర్మిస్తున్నామనే చేదు విషయాన్ని జీర్ణించుకోక తప్పదు..

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు



మంచిర్యాల,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరిన నస్పూర్ మాజీ సర్పంచ్ గోపన్న, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గూడెం ఆలయ డైరెక్టర్ భూపతి మధుకర్, లక్ష్మి గణపతి ఆలయ అధ్యక్షులు రఘుపతి రావు, మున్నూరు కాపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగళ్ళ శేఖర్, తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోదరావుకు ఘన స్వాగతం



వైరా ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): ఖమ్మం పార్లమెంటరీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద రావు గురువారం కారేపల్లి మండలంలో ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన కారేపల్లి మండల కేంద్రానికి చేరుకోగానే బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాలు మీదుగా, బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాణసంచ కాలుస్తూ పూలతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.

# నూతన జంటకు ఆశీర్వాదం



పాలేరు ఏప్రిల్ 26 ( వుదయం ప్రతినిధి):లోక్యాతండా లో జరుపుల కృష్ణ కుమార్తె వివాహాని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో ఎం.పి గా గెలిపించాలి...

### : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 22, 23, 24వ డివిజన్ లో కల్పనా చావ్లా పార్క్, మదర్ థెరిసా పార్క్, ప్రశాంతి హిల్స్ పార్క్, సర్వేపల్లి రాధాకృష్ణ పార్క్, చత్రపతి శివాజీ పార్క్, ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు పైడి మాధవి , సుజాత, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్క్ వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కంత్, చంద్రగిరి సతీష్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, దశరథ్, అజయ్ చౌదరి, దివాకర్ రెడ్డి, గౌస్, దూసకాంతి వెంకటేష్ ,సురేష్, బలరామ్, డివిజన్ అధ్యక్షులు బొబ్బా శ్రీనివాస్, మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్ కే ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) ఎంపీ అభ్యర్థి కొప్పు ఈశ్వర్ కే ఓటు వేయాలని మహాదేవపూర్ మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు శుక్రవారం మండలంలోని అన్నారం,చంద్రుపల్లి, నాగేపల్లి, మదనపల్లి, పలుగుల, కుంట్లం, గ్రామాలలో లోక్ సభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అమలుపరిచి దేశంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరచలేక పోతుందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తాదని తెలిపారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారని అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే 6 గ్యారంటీ పథకాలతోపాటు ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా కొప్పుల ఈశ్వర్ కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, పెండ్యాల మనోహర్, శ్రీపతి బాపు, ఆన్కారీ ప్రకాష్, మోహన్ రెడ్డి, ముండయ్య, అలీమ్, శ్రావణ్,సురేందర్, తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలం ఎస్సీ మార్చా ఆధ్వర్యంలో ఇంటింటి బిజెపి ప్రచారం





ఊరుకొండ ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊర్కొండ గ్రామం లో ఉపాధి హామీ కూలీలతో పర్యటించే మోడీ గారికి ఈసారి ప్రధానమంత్రి చేయాలని చెప్పడం జరిగింది ఉపాధి హామీ కూలీలు కూడా తమ మద్దతు డీకే అరుణమ్మకి అని స్వచ్ఛందంగా తమ మద్దతు తెలియజేశారు అదే విధంగా ఊరుకొండలో ఉన్న దళిత బస్తిలో ఇంటింటి బిజెపి కార్యక్రమం నిర్వహించాము బహుజన నాయకత్వంలో బీజేపీకే తన మద్దతు అంటున్న దళిత బస్తులు... ఈ కార్యక్రమంలో లిదళిత మోర్చా పాలమూరు పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇన్చార్జ్ %ణతీ% కొంగళి శ్రీకాంత్ అడ్వకేట్ మాట్లాడుతూలి ఈ 12 రోజుల్లో జడ్చర్ల నియోజకవర్గం లో మిడ్జిల్ ఊరుకొండ జడ్చెర్ల దళిత బస్తీలో రోజు పర్యటనలు నిర్వహిస్తూ అత్యధిక మెజారిటీతో డీకే అరుణ గెలిపిస్తామనివిలేకరుల సమావేశంలో తెలియజేశారు..... కార్యక్రమంలోఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నీరజన్ గౌడ్ సర్పంచ్ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు మహేందర్ ఉరుకొండ మండలం ఎస్సి మోర్చా జర్నల్ సెక్రటరీ బీజేవైఎం సీనియర్ నాయకులు అరవింద్ గౌడ్ కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు రాజ్ నాథ్ రెడ్డి బిజెపి ఊర్కొండ మండలం సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి ఆనంద్ మాదారం మల్లేష్ బిజెపి నాయకులు గోపాల్ శివ శివరాజు నరేందర్ గౌడ్ బిజెపి బీజేవైఎం నాయకులు కార్యక్రమం లో పాలుగోన్నారు

# బిజెపి ఇంటింటి ప్రచారం చిరు రాజు యాదవ్ ఆధ్వర్యంలో.

### ముఖ్యఅతిథిగా నల్లబెల్లి మండల ఇంచార్జి మల్యాల వినయ్ కుమార్ గుప్తా.



నర్సంపేట ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం లోని రెండో వార్డు కమలాపురం గ్రామంలో బూతు నెంబర్ 133 లో కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ ఆధ్వర్యంలో మహబూబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసినరు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మల్యాల వినయ్ కుమార్ గుప్త పాల్గొన్నారు. తను ఈ సందర్భంగా ముఖ్య అతిథి మల్యాల వినయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ ప్రచారాన్ని నిర్వహిస్తూ దేశం అభివృద్ధి చెందాలంటే అవినీతి రహిత పాలన అదిస్తున్న నరేంద్ర మోడీని మరొకసారి ప్రధానమంత్రిగా మనం చూడాలని అందుకోసం భారతీయ జనతా పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో మనం అందరం సహకరించుకొని గెలిపించాలని తెలిపారు. 133 బూతు రెండో వార్డు కమలాపురంలో వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ మరియు బూత్ అధ్యక్షులు గణే సోమన్న మరియు బి ఎల్ ఓ పైసా ప్రశాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది ఈ ప్రచారంలో మోడీ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. సీతారాం నాయక్ గెలుపును మోడీ కి గిఫ్ట్ గా ఇవ్వాలని ప్రత్యేకంగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఇంచార్జ్ బిజెపి సీనియర్ నాయకులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా, నాయకులు అబ్బనాపురం కళ్యాణ్, మఠం గణేష్, జుర్రు అనిల్, ముస్కు కుమార్, బెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో సమావేశమైన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) సారంగాపూర్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలతో జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉపాధి హామీ కూలీలు కూలీ పెంచే వారి పక్షాల పోరాడుతామన్నారు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే భారత రాష్ట్ర సమితి పార్టీకి ఓటు వేయాలని కోరారు కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు కల్యాణ లక్ష్మి పథకం అమలు చేశామని డిసెంబర్ 9 నుండి పెళ్లి అయిన మహిళలకు అందరికీ శుభమస్తు పథకం తులం బంగారం అమలు చేయాలని కోరారు ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు డిగ్రీ చదివే ప్రతి మహిళకు స్కూటీ ఇస్తామన్నారు కానీ ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు అన్నారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని వాటిని అమలుపై స్పందించాలన్నారు రాష్ట్రంలో రైతుబంధు పథకం ఇంకా అమలు కావడం లేదని వెంటనే అమలు చేయాలని కోరారు ఉపాధి హామీ పథకం కింద కూలీలకు 350 రూపాయలు ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామన్నారు ఏమైందని వాటి విధి విధానాలు ఏమని ప్రశ్నించారు సబ్సిడీ సిలిండర్ పై సబ్సిడీ ఎప్పుడు వస్తది మహిళలకు తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు మహాలక్ష్మి పథకంలో 2500 రూపాయలు ఇస్తామన్నారు దాని ఊసే లేదన్నారు పంటకు బోనస్ సంగతి సరే ఉపాధి హామీ కూలీలకు కూలి పెంచే వరకు వారికి అండగా ఉండి వారి పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందన్నారు

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజేందర్రెడ్డి జెడ్పిటిసి మనోహర్ రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సురేందర్ ఎంపీటీసీల ఫోరం సుధాకర్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి మల్లేశం మాజీ సర్పంచులు కంచర్ల చిన్నరాజం భూక్య సంతోష్ నాయకులు సాంబారు గంగాధర్ మ్యాకల శేఖర్ బూదగడ్డ రమేష్ ఉపేందర్ భీమనస్సు అంజన్న నరేష్ కుంటాల చిన్నరాజం గంగాధర్ శేఖర్ కుంటాల లక్ష్మిరాజం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తారా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) రహదారిపై అడ్డంగా చెట్టు పడిందని ప్రమాదాలు వాటిల్లితేనే సంబంధిత శాఖ అధికారులు స్పందిస్తారని అధికారుల తీరుపై బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆన్కారి ప్రకాష్ అసహన్నం వ్యక్తం చేశారు శుక్రవారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామనికి సంబంధించి వెళ్లే రహదారిపై చెట్టు పడి ఉందని గత కొన్ని రోజులుగా రహదారిపై ప్రమాదకరంగా చెట్టు పడి ఉన్న అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన ప్రజలు నిత్యం ఇదే రహదారిపై నుండి ప్రయాణిస్తారని తెలిపారు ప్రమాదాలు జరిగి నష్టం వాటిల్లితేనే సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా అని అన్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి రహదారిపై పడి ఉన్న చెట్టును తొలగించాలని ప్రమాదాలు వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# నందిగామ వద్ద ఫార్మా కంపెనీలో అగ్నిప్రమాదం



**ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది**

రంగారెడ్డి ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): నందిగామ వద్ద ఫార్మా కంపెనీలో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. నందిగామ వద్ద ఆల్విన్ ఫార్మా పరిశ్రమలో మంటలు చెలరేగాయి. కొందరు కార్మికులు కిటీకీల్లోంచి బయటకు దూకి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పలువురు కార్మికులు పరిశ్రమ లోపలే చిక్కుకున్నట్లు సమాచారం. ప్రమాద సమయంలో పరిశ్రమలో 50 మంది సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికులు సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని అగ్నిమాపక సిబ్బంది కాపాడింది. నిచ్చెనలతో కార్మికులను కిందకు తీసుకొచ్చారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని దర్శించుకున్న:

### మహబూబ్ నగర్ ఎమ్ పి. అభ్యర్థి వంశీచంద్ రెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి)శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్ పి. అభ్యర్థి వంశీచంద్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించు కున్నారు. ఆలయల అర్చకులు వారిని పూర్ణ కుంభం తొ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, అర్చకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్. పురెందర్ కుమార్ తెలియజేశారు.

# గ్రామాలలోకి కాంగ్రెస్ కరపత్రాలు పంపిణీ



జన్నారం,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) మండలంలోని అన్ని గ్రామాలలోకి కాంగ్రెస్ కరపత్రాలను ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్చార్జ్ మిక్కిలినేని రాజశేఖర్ పంపిణీ చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జన్నారం మండలం లోని అన్ని గ్రామాల బుత్ లకు సంబందించిన కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను,కర పత్రలను నాయకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ముజాఫర్ ఆలీ ఖాన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అత్రం సుగుణక్క గెలుపు కొరకు ప్రతి ఒక కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,సీనియర్ నాయకులు మచ్చ శంకరయ్య,సయ్యద్ ఇసాక్,దుర్గం లక్ష్మి నారాయణ,సయ్యద్ ఫసిఉల్ల గాజుల సతయ్య,పద్మారావు,నాయకులు కుకటికారి శ్రీనివాస్,కట్కూరి రమేష్,జాడి రాజేశ్వర్,ఇబ్బు,రవి నాయక్,గంగన్న యాదవ్,రాచకొండ రాజేష్,ఇర్ల గంగన్న,యూత్ కాంగ్రెస్ నాయకులు రాకేష్,ముజ్జు,వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి...

: ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26,(వుదయం ప్రతినిధి ),పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ లో సూర్యనగర్, రాంరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లో ఇంటిటికి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గాలిపించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, రాధాకృష్ణ, దుర్గారావు, నర్సింహా రెడ్డి, పెంటయ్య, వెంకటేష్ యాదవ్, లింగం, వెంకటేష్, అశోక్, సుజాత, హైమావతి రెడ్డి, అశ్విని, భవాని, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహమ్మద్ రఫీ ఉల్లా ఖాన్


TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD



సంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ పట్టణములోని షాహిన్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో పట్టణానికి చెందిన మొహమ్మద్ నసురుల్లా ఖాన్ కుమారుడు మహమ్మద్ రఫీ ఉల్లా ఖాన్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 977 మార్కులు సాధించాడు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మరియు జహీరాబాద్ పట్టణానికి ఖ్యాతిని తీసుకు వచ్చిన మహమ్మద్ రఫీ ఉల్లా ఖాన్ ను అతడి తల్లిదండ్రులను పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, కుటుంబ సభ్యులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఫుర్ ఖాన్ మాట్లాడుతూ బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ ర్యాంకులు అధ్యాపక బృందం కళాశాలలోని సిబ్బంది మొత్తం అందరి కృషి మేరకే సాధించగలిగారని అన్నారు.

# రక్తదాతకు అభినందనల వెల్లువ



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి) క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కి చెందిన కుమార్ అనే ట్రాక్టర్ డ్రైవర్ మానవత దృక్పథంతో మనం ఫౌండేషన్ రాజ్ కుమార్ సహకారంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త కణాల సమస్యతో ప్రాణాపాయ చికిత్స పొందుతున్న బక్క భీమయ్య అనే వ్యక్తికి తన యొక్క అమూల్యమైన రక్త కణాలను అందజేసి మానవతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మరియు రక్త నిధి కేంద్ర ఇన్చార్జ్ వి.మధుసూదన్ రెడ్డి రక్తదాతను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# ముధోల్ లో పోలీసుల విస్తృత తనిఖీలు



ముధోల్, ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి) ముధోల్ మండల కేంద్రంలోని కంటి ఆసుపత్రి సమీపంలో సీఐ గుమ్మాడి మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానం కలిగిన వాహనదారులను పూర్తి స్థాయిలో విచారించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. రూ.50 వేలకు పైగా నగదు తీసుకెళ్లేటప్పుడు దానికి సంబంధించిన పూర్తి ఆధారాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందులో ఎస్సై సాయికిరణ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సికేంద్రాబాద్ నియోజకవర్గం నుండి శివసేన పార్టీ అభ్యర్థి గా సుదర్శన్ నామినేషన్



హైదరాబాద్ ఏప్రిల్ 26 : సికేంద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి శివసేన పార్టీ అభ్యర్తి గా ఆంధ్రపు సుదర్శన్ గంగపుత్ర గా నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఉపిరి రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల మీద పోరాటం ఇంకా ఉధృతం చేస్తానని అన్నారు.నియోజకవర్గ మిత్రులకు కుటుంబ సభ్యులకు అందరికి పేరు పేరు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఎం ల్ ఏ గా అభ్యర్థిగా ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగింది ప్రజలు నేను చేసినటువంటి పోరాటాలను రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల మీద పోరాటం ఇంకా ఉధృతం చేస్తానని తెలియజేస్తున్నాను.

# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ పునః ప్రతిష్టాపన...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ ఏ కాలనీ నందు వైభవంగా నిర్వహిస్తున్న పునః విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారిని కొలవడం ద్వారా కార్యసిద్ధితోపాటు అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, బాబి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ పేరుతో ప్రభుత్వ వన సంరక్షణ యాప్ ఉన్నా...పని చేయని సిబ్బంది...?

-క్షేత్రస్థాయిలో కొందరు బీట్ ఆఫీసర్లు తమ బీటు పరిధిలో విధులకు డుమ్మా...?

బయ్యారం ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): బయ్యారం,మండలంలో ఫారెస్టు,అటవి జంతువుల సంరక్షణ చేయాల్సిన అధికారులకు తెలంగాణ ప్రభుత్వం వారి విధులను సక్రమంగా నిర్వహించేందుకు వన సంరక్షణ యాప్ ప్రవేశపెట్టారు .కానీ క్షేత్రస్థాయిలో కొంతమంది తమ విధులకు డుమ్మా కొట్టి ,బయట తిరుగుతున్నట్లు సమాచారం. బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో వేసవికాలంలో అటవీ జంతువుల నీటి కోసం తహతలాటం అవి వచ్చే ప్రదేశాలలో కొంతమంది వేటగాళ్లు విద్యుత్ వైర్లు, ఉచ్చులు పెట్టి వాటిని హరిస్తున్నారు. నిత్యం మండలంలో ఎక్కడో ఒక చోట అటవీ ప్రదేశంలో వేటగాళ్ల ఉచ్చు లకు అడవి జంతువులు బలవుతున్నాయి. వీటిపై నిఘా పెట్టాల్సిన ఫారెస్ట్ అధికారులు, బీట్ అధికారులు పర్యవేక్షణ కరువై వేటగాళ్లు,అక్రమ కలప వ్యాపారులు ఆడింది ఆట, పాడింది పాటగా మారిందనే ఆరోపణలు మండలంలో బలంగా ఉన్నాయి. నిత్యం వేటగాళ్ళ బారిన పడి అడవి జంతువులు బలైపోతున్నాయి.ప్రభుత్వ యాప్ ఉన్న కొంత మంది బీట్ ఆఫీసర్లు తమ ఫారెస్ట్ బీటీ పరిధిలో వెళ్లి ఆ యాప్ లో లాప్టిట్యూటు, లోకేషన్ కు వెళ్లి వారి మొబైల్ ఫోన్లో అప్డేట్ చేయాల్సి ఉండగా వారు విధులను సక్రమంగా నిర్వహించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.అడవి జంతువులను వధించే వేటగాళ్లతో సిబ్బంది లోపాయికారీ ఒప్పందాలకు పాల్పడుతూ,అటవి జంతువుల మాంసం బయట ప్రాంతాలకు,తరలిస్తూ వారు సొమ్ము చేసుకుంటున్నారని తెలుస్తుంది.సిబ్బంది విధులకు ఒక్కరోజు వెళ్లకుండా ఉన్నట్లయితే ఆ యాప్ లో పాస్వర్డ్ అడుగుతుంది. రెండు మూడు రోజులు డుమ్మా కొడితే ఆ యాప్ వారికి ఓపెన్ కాదు అనే సమాచారం .కొంతమంది బీట్ ఆఫీసర్లు దీనిపై అవగాహన ఉన్నా, అవగాహన లేనట్లు నటిస్తూ ,తమ పలుకుబడితో క్షేత్ర స్థాయిలో పనులు,చక్కబెట్టుకుంటున్నారని సమాచారం .ఇప్పటికైనా అధికారులు అటవీ సంరక్షణ బాధ్యతగా పనిచేసి అటవీ జంతువుల సంరక్షణ ,అటవీ సంపద సంరక్షణ చేయాలని పలువురు కోరుతున్నారు.

దీనిపై బయ్యారం ఫారెస్ట్ రేంజర్ సువర్చల వివరణ కోరగా ప్రభుత్వ వన సంరక్షణ యాప్ సంబంధిత బీట్ ఆఫీసర్ల వద్ద అప్డేట్ చేసుకున్నట్లు తెలిపారు దీనిపై అందరికీ అవగాహన కల్పించామని కొంతమందికి అవగాహన లేని తో కొంత ఇబ్బంది మాట వాస్తవం అని తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఘన సన్మానం



జన్నారం,ఏప్రిల్ 26(వుదయం విలేకరి) ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని పోనకల్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.మండల కేంద్రంలో గల రాఘవేంద్ర కరిమల కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విలాసారపు శ్రీవల్లి గురువారం రోజున ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించింది.ఈ సందర్బంగా ఆమెను పొన్కల్ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్,బాలసాని శ్రీనివాస్ గౌడ్,ఎరుకల రమేష్ గౌడ్,వోల్లాల నర్సగౌడ్, గౌడ సంఘం నాయకులు గర్రెపల్లి కిషోర్ గౌడ్,గొల్లపెల్లి రమేష్ గౌడ్, డాక్టర్ వెంకటేశ్వర్ గౌడ్,కోట రవి గౌడ్,బూషనవేని గంగాధర్ గౌడ్,ఎరుకల రాజు గౌడ్ పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన నిర్మాణం కోసం జీర్ణోధరణ కార్యక్రమం...



కోరుట్ల ఏప్రిల్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ వేములవాడ ఐబి రోడ్ లో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన దేవాలయ నిర్మాణం కోసం జీవనోధారణ కార్యక్రమం పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ వైదిక నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు జెసిబి ఆంజనేయులు స్థానిక వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు హనుమాన్ దీక్ష గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం





జన్నారం,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) మండలంలోని కొత్తపేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాజల శ్రీకాంత్ లత దంపతులు ఆధ్వర్యంలో స్వామివార్ల కళ్యాణాన్ని పేద పండితుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.అనంతరం మాదాడి పూర్ణచందర్ రావు హరిత దంపతులచే అన్నదానం నిర్వహించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన పూర్ణచందర్ రావు కు సన్మానం... కొత్తపేట,కవ్వాల్,కామన్ పల్లి,దేవినిగూడెం,కిష్టాపూర్,ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన మైసమ్మ గుడి నిర్మాణ పనులకి పూర్ణచందర్ రావు ఇరవై వేల రూపాయలను శుక్రవారం రోజున ఆలయ కమిటీకి విరాళంగా అందించగా ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పూర్ణచందర్ రావుకు వారు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమాలలో ఎంపీటీసీ శ్రీవాని-విక్రమ్,బీఆర్ఎస్ నాయకులు ఫజల్ ఖాన్,మున్వార్ అలీ ఖాన్,సుధాకర్ రావు,కాల్వ రవి,కన్లే రాజలింగు,పరకాల మహేష్ గౌడ్, ఆటో యూనియన్ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నారావుపేట ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): చెన్నరావుపేట మండలం, కాల్ నాయక్ తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు "శ్రీమతి/శ్రీ. గుగులోత్ ఆగమ్మ - భద్రు నాయక్ గారీ కూమారుడు రాజు నాయక్ - అశ్విని'. ల రిసెప్షన్ వేడుకకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చెందిన మాజీ సర్పంచ్ భర్త రహిత వీరన్న కోనాపురం ఎంపిటిసి గుండాల మహేందర్ నర్సిరెడ్డి రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు

# పలువురు బిజెపిలో చేరికలు



మంచిర్యాల ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): చెన్నూరు పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య కౌన్సిలర్లు జాడి సురేఖ తిరుపతి గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య కమ్మల శ్రీనివాస్ శుక్రవారం రోజు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వేరబెల్లి నాయకత్వంలో బిజెపిలో చేరారు వారికి కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర శాఖ అధ్యక్షులు కిషన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్.. జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గ%శీ% అశోక్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్ ఆదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కోలీపాక కిరణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

# కాలుష్య రహిత ప్రచారం జరిగేలా దృష్టి సారించండి

ఎన్నికల సంఘానికి "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ "విజ్ఞప్తి

హైదరాబాద్ ఏప్రిల్ 26 : తెలుగు రాష్ట్రాల్లో నామినేషన్ల పర్వం ముగిసిన నేపథ్యంలో నాయకులు ప్రచారం పేరుతో పర్యావరణ విధ్వాంసానికి పాల్పడే అవకాశం ఉందని, గతంలో చెప్పిన విధంగా పర్యావరణ హిత ప్రచారం జరిగేలా పార్టీల కదలికలపై డేగ కళ్ళు సారించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " ఎన్నికల సంఘం చీఫ్ కమీషనర్ కు విజ్ఞప్తి చేసింది. శుక్రవారం కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. నిన్నటివరకు జరిగిన నామినేషన్ ల సందర్భంగా అనేకమంది జాతీయ, ప్రాంతీయ పార్టీల నేతలు వందల సంఖ్యలో మోటారు వాహనాలతో భారీ ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు.

ఆ ర్యాలీల కారణంగా వాహన కాలుష్యం భారీ స్థాయిలో పెరగడమే కాకుండా సామాన్య జనం అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. పర్యావరణ సమస్యలు సమాజాన్ని అతలాకుతలం చేస్తున్నా రాజకీయ పార్టీల నాయకులు ప్రకృతి విధ్వంసంలో ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదని ఆరోపించారు. రాజకీయనాయకుల తీరు సమాజాన్ని నాశనం చేసేలా ఉందని, మీ అధికారాలతో ఎన్నికల క్రతువులో జరుగుతున్న ఈ పర్యావరణ నష్టాన్ని నూరు శాతం నియంత్రించాలని వారు విజ్ఞప్తి చేశారు. మీరు (ఎన్నికల సంఘం) తీసుకునే నిర్ణయం స్ఫూర్తిదాయకంగా ఉండేలా ఈ ఎన్నికల ప్రచారంలో వాహన ర్యాలీని పూర్తిగా నిషేదించాలని వారు కోరారు. వ్యవస్థను కాపాడాల్సిన నేతలు తమ దాంబికం కోసం ప్రచార పర్వంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం, ఇంధన వినియోగం, ధ్వని కాలుష్యాన్ని పెంచేలా ఆర్కెస్ట్రా హోరు తదితర చర్యలను నిర్మొహమాటంగా ఆపాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీలు కేవలం కాల్బలంతోనే ఎన్నికల ప్రచారం నిర్వహించుకొనేలా పార్టీలను ఆదేశించి ప్రకృతి - పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి సన్నాక సమావేశం.

ఖానాపురం ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి.కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి బలరాం నాయక్ సన్నాక సమావేశం నేడు శనివారం ఉదయం 10 గంటలకు రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు నాయకులు అనుబంధ సంఘాలు ముఖ్యులు తదితరులు సకాలంలో సమావేశానికి తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

# బలరాం నాయక్ గెలుపుకై మహిళా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచార





బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 26: బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ లో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రెండవ రోజు బయ్యారం రామాలయం రోడ్డు నుండి గాంధీ సెంటర్ వరకు ఇంటింటి ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెట్టి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వేయాలని బయ్యారం లో మహిళ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం. మహాలక్ష్మి పథకం తో మహిళ సాధికారిత కోసం పాటు పడిన పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, బయ్యారం మాజీ ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, మండ రేణుక మాలోద్ పార్వతి, మూల ఉషారాని, మాలోత్ చంద్రకళ,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి



రాయపర్తి ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండలం కేంద్రంలో ముద్రబోయిన కొమురయ్య కుమార్తె, వెంకటేశ్వరపెల్లి సంగినేని మల్లయ్య కుమార్తె, రాగన్న గూడెం బాలగోని కుమార్ స్వామి కుమారుడుని, తిర్మాలయపల్లి దొంతర బోయిన రాజయ్య కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను రాష్ట్ర మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. వీరి వెంట ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి ,జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ గజవెల్లి అనంత ప్రసాద్, భారత్ జగన్ ,కంది ప్రభాకర్, ముద్రబోయిన సుధాకర్, యాకుబ్ రెడ్డి, దేవేందర్, పశపాక మల్లయ్య , వశపాక యాకయ్య,, దంతరపైన దేవేందర్, దొంతర బోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశ పునరుత్పాదక ఇంధన విప్లవాన్ని విజయవంతంగా ఆవిష్కరించిన రెన్యూఎక్స్ 2024

హైదరాబాద్, 26 ఏప్రిల్ 2024: ప్రముఖ బి2బి ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా, ఈరోజు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో రెన్యూఎక్స్ 8వ ఎడిషన్‌ను విజయవంతంగా ప్రారంభించింది. పర్యావరణ అనుకూల మరియు హరిత విద్యుత్ పై దృష్టి సారించి దక్షిణ భారతదేశపు పునరుత్పాదక ఇంధన ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు నిర్వహిస్తున్న ఈ ఎక్స్‌పో లో 5000 మంది సందర్శకులు 150ం దేశీయ మరియు అంతర్జాతీయ ఎగ్జిబిటర్లు చేసిన ఆవిష్కరణలను అన్వేషించారు. ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా శ్రీ భాగ్యతేజ్ రెడ్డి, డైరెక్టర్ పవర్ % డ% యుటిలిటీస్, పిడబ్ల్యుసి , శ్రీ. ఎన్ జానయ్య, వైస్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌బీ శ్రీ అజయ్ మిశ్రా, ఐఏఎస్ , ప్రస్తుతం ఛైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర సలహాదారు, ఎనర్జీ కమిటీలు, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, హైదరాబాద్‌బీ శ్రీ యోగేష్ ముద్రాస్, మేనేజింగ్ డైరెక్టర్, ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా మరియు శ్రీ రజనీష్ ఖట్టర్, సీనియర్ గ్రూప్ డైరెక్టర్, ఎనర్జీ పోర్ట్‌ఫోలియో, ఇన్‌ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా తో సహా ప్రముఖులు హాజరయ్యారు. ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా , మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ, "రెన్యూఎక్స్ అనేది దక్షిణ భారతదేశంలో పునరుత్పాదక ఇంధనం కోసం నిర్వహిస్తున్న ముఖ్యమైన ప్రదర్శన . పర్యావరణ అనుకూల ఇంధన పరిష్కారాల పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను మరియు పునరుత్పాదక ఇంధన రంగంలో దాని నాయకత్వాన్ని నొక్కిచెప్పే ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపక వెంచర్లు ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. రెన్యూఎక్స్ 2024లో భాగంగా సీఈఓ రౌండ్‌టేబుల్‌తో సహా పలు కాన్ఫరెన్స్‌లు సైతం జరుగనున్నాయి" అని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే బీద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయి

**– డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే దేశంలోని బీద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని డిసిసి భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు రాబోయే ప్రజల భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీనీ గెలపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు ఏ పార్టీకి లేదన్నారు, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు, రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదింటిని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు,ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కి తగిన బుద్ధి చెప్పాలన్నారు,హిందూ ముస్లిం బాయ్ బాయ్ అనేలా ఉన్న వాతావరణంలో బీజేపీ కులం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరు కవల పిల్లలు లాంటివారని, రాష్ట్రంలో కెసిఆర్ ను ప్రజలు గద్దె దించినట్లు, కేంద్రంలో మోడీని కూడా గద్దె దించుతారని ఆశాభావం వ్యక్తం చేశారు పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో భారీ మెజార్టీతోని గెలిపించుకుందామని అన్నారు.

# మధుమేహులకు గుడ్ న్యూస్

చాలా మంది షుగర్ వ్యాధి గ్రస్తులు అనుభవిస్తున్న అతి పెద్ద సమస్యల్లో రాచపుండు ఒకటి. ఇది ఇది వచ్చిందంటే ఒకపట్టాన తగ్గదు. ఈ ముప్పును పరిష్కరించడానికి ప్రత్యేకంగా రూపొందించిన షూ ఇన్సోల్ టెక్నాలజీని పరిశోధకులు ఆవిష్కరించారు. పాదంలోని వివిధ ప్రాంతాలలో ఒత్తిడిని సమాంతరంగా పంపిణీ చేయడం ద్వారా, ఇన్సోల్ మృదు కణజాలాలకు ఉపశమనాన్ని అందిస్తుంది, తద్వారా రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. పుండు ఏర్పడే సంభావ్యతను తగ్గిస్తుంది.

# ఉపాధి హామీ పనులకు కూలీలను పెద్ద ఎత్తున మొబలైజ్ చేయాలి

**– అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో వేగం పెంచాలి**
**– తాగునీటి సమస్య రాకుండా చూడాలి**
**– జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): ఉపాధి హామీ పథకం పనులకు పెద్ద కూలీలు అధిక సంఖ్యలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఉపాధి హామీ పథకం పనులకు పెద్ద ఎత్తున కూలీలు హాజరు, మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు తదితర అంశాలపై ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐడిసి, విద్యా శాఖ, పంచాయతి కార్యదర్శులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం పనుల జాబ్ కార్డులు జారీ చేయాలని ఎంపిడీవోలకు సూచించారు ఉపాధి హామీ ద్వారా కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. కూలీలు తక్కువగా వస్తున్న గ్రామాలలో ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలకు తగ్గకుండా పని కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గత సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ పని దినాలు కల్పించాలన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశాలలో నీడ కొరకు షేడ్ నెట్లు, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

వచ్చేవారం నిర్వహించే సమావేశంలో ఎంపీడీవోలు తమ మండలాలలో ఉపాధి హామీ పనుల్లో ముందు, వెనుకంజలో ఉన్న గ్రామాల సమగ్ర నివేదికలను అందించాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని పక్కా ప్రణాళిక బద్ధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. మే 15వ తేదీలోగా చేపట్టిన మేజర్ పనులను పూర్తి చేసి పాఠశాలలు పున ప్రారంభం నాటికి మిగిలిన చిన్న చిన్న పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 271 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాల్సి ఉండగా 209 పాఠశాలలకు ఇంజినీరింగ్ అధికారులు అందచేసిన ప్రతి పాదనలు మేరకు పరిపాలనా అనుమతులు జారీ చేశామని తెలిపారు. ఇప్పటికే అంచనాలలో 25 శాతం నిధులు విడుదల చేయడం జరిగిందని పనుల పురోగతి పై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని, పనులు సకాలంలో పూర్తి చేయుటకు మైక్రో లెవెల్ ప్రణాళిక రూపొందించి పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని అన్నారు. పనులకు సంబంధించి కొనుగోలు చేయనున్న మెటీరియల్, పనులు వివరాలను ఎంబి రికార్డు చేయాలని అన్నారు. పనులు పూర్తికాకముందే డబ్బులు చెల్లించినట్లయితే పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో పనులు జరిగిన తర్వాతనే నిధులు విడుదల చేయాలన్నారు.సోమవారం నుండి జరుగుతున్న పనులను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో జాప్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలలోని గ్రామ సమాఖ్యలు పనుల్లో నాణ్యత పరిశీలించాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు చేపట్టిన పనులని ఆయన గుర్తు చేసారం. పనుల్లో జాప్యం, ఆసక్తి చూపక పోతే వారి స్థానంలో మరొకరికి తొలగించి, మరొకరికి అప్పగించాలని నూటికి నూరు శాతం పనులు పూర్తి చేయాలని తెలిపారు.ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళికలతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎండల తీవ్రత వల్ల నీటి నిల్వలు అడుగంటి పోయే అవకాశం ఉందని వెంటనే గుర్తించి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ, ప్రయివేట్ బోర్ల నుండి త్రాగు నీరు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్స్ ద్వారా నీరు సరఫరా చేసే క్రమంలో ఎక్కడైనా సాంకేతిక లోపం తలెత్తినా, పైపులు పగిలిపోవడం, గేట్ వాల్వ్ లీకేజీలు జరగడం లాంటివి జరిగినా తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా ఎంపిడిఓలు, గ్రిడ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ మూడు నెలలపాటు మంచినీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని, పరిస్థితిని బట్టి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, అధికారులు అనునిత్యం పంచాయతీలలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులను గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలనని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మిషన్ భగీరథ, గ్రిడ్ ఇంజనీర్ లు పంచాయతీ కార్యదర్శులు సమన్వయ పరుచుకుంటూ త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.
గ్రామాలలో త్రాగునీటి బోర్లు మరమ్మత్తుకు గురైతే వెంటనే వాట్సప్ గ్రూప్ లో సందేశం పంపాలని ప్రైవేట్ బోరు వెల్స్ నుండి నీరు అందించాలని పేర్కొన్నారు. గ్రామాలలో ఎక్కడ తాగునీటి సమస్య వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వత్తిడిని జయించి ముందుకు సాగాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): మానసిక వత్తిడిని జయించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్, పంచాయతి క విద్యా శాఖ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల గన్ పూర్ మండలం, కరకపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన శ్రావణి మరణానికి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బయం, దిగులుతో సమస్యలు అధిక మవుతాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలని అన్నారు. విధుల నిర్వహణలో ఏదేని సమస్య వస్తే ఎంపిడిఓ, డిపిఓ దృష్టికి తేవాలని అక్కడ పరిష్కారం కాని పక్షంలో నేరుగా తనకు తెలియ చేయాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4–7 గంటల వరకు కలెక్టరేట్ నందు అందుబాటులో ఉంటానని కార్యదర్శులు నేరుగా కలసి సమస్యను చెప్పాలని తెలిపారు. సమస్యను మనలోనే దాచుకుని మదన పడటం వల్ల అది అనేక రుగ్మతలకు దారి తీస్తుందని, తద్వారా మనసులో మానసిక సంఘర్షణ జరిగి ఆత్మహత్యల వైపు నడిపిస్తుందని అన్నారు. ఎలాంటి బిడియం లేకుండా నిస్సంకోచంగా తెలియచేయడం వల్ల వత్తిడి తగ్గి మనసు ప్రశాంతత సంతరించుకుంతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిధులు మంజూరులో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మానసికంగా కృంగిపోయి క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో ప్లస్, మైనస్ లు ఉంటాయని వాటిని అధిగమిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలే కానీ నావల్ల కాదని ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి తనువు తాలించడం సమస్యకు పరిష్కారం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిని బట్టి సమస్యలు ఉంటాయని, ప్రపంచంలో సమస్యలు లేని మనిశులు ఉండరని, ప్రతికూల పరిస్థితిల్లో కూడా మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి మేరకు స్టడీ టూర్లు, వత్తిడి అధిగమించేందుకు మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# ఇంటర్ లో స్టేట్ ర్యాంకులు సాధించిన ముస్లిం మైనార్టీ విద్యార్థినిలకు సన్మానం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన ముగ్గురు ముస్లిం మైనార్టీ విద్యార్థినిలు ఇంటర్మీడియట్లో స్టేట్ ర్యాంకులు సాధించారు. శుక్రవారం మసీదు వాడలో విద్యార్థులను మైనార్టీ నాయకులు శాలువలతో సన్మానించారు .మండల కేంద్రానికి చెందిన ఖలీల్( రైతు) మూడవ సంతానమైన హీనా ఇంటర్ సీఈసీ గ్రూప్ రెండవ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 986 మార్కులతో సీఈసీ లో స్టేట్ మొదటవ ర్యాంకు సాధించింది, అలాగే షేక్ రబ్బాని (ప్రైవేట్ టీచర్) కూతురు ఆబిద తంజీద్ మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ గ్రూప్లో 470కి 466 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించింది.రెహమాన్( ఎలక్ట్రిషన్) కూతురు సానియా బైపిసి రెండవ సంవత్సరంలో1000 మార్పులకు 980 మార్కులు సాధించింది. కాటారం మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన అహ్మద్ బేగ్ కుమారుడు మీర్జా ఇశ్రాన్ బేగ్ ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో వేయి మార్కులకు 944 మార్కులు సాధించాడు.కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందిన ఎండి కలీం( రైతు) కూతురు ఎండి మైమున్ ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ గ్రూప్లో 1000 మార్కులకు 937 మార్కులు సాధించింది. మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఇంతియాజ్ అలీ( రైతు కూలీ) కూతురు హాజీర మహీన్ ఇంటర్ రెండవ సంవత్సరం బైపిసి గ్రూపులో 1000 మార్కులకు 926 మార్కులు సాధించింది.గారేపల్లి చెందిన అబ్బాస్( చిరు వ్యాపారి) వారి సంతానం అదిబా ఇంటర్ రెండవ సంవత్సరంలో సీఈసీ గ్రూపులో వెయ్యి మార్కులకు 931 మార్కులు సాధించింది. మండల కేంద్రానికి చెందిన ఇలియాజ్ (ఎలక్ట్రిషన్) కూతురు షాపియా ఇంటర్ ఫలితాల్లో రెండవ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో వేయి మార్కులకు 912 మార్కులు సాధించింది.గారేపల్లి గ్రామానికి చెందిన షేక్ బాజీ( మెకానిక్) కూతురు షేక్ మహబూబ్ బి ఇంటర్ రెండవ సంవత్సరంలో బైపిసి గ్రూపులో 1000 మార్కులకు 908 మార్కులు సాధించింది. ముస్లిం మైనార్టీ కి చెందిన విద్యార్థినిలు స్టేట్ ర్యాంకులు సాధించడంతోపాటు 1000 మార్కులకు 900 మార్కులు దాటడంతో ముస్లిం మైనార్టీ కి చెందిన ముస్లిం పెద్దలు గారేపల్లి మస్జిద్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అమీర్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు పూలమాలవేసి శాల్వాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు తల్లిదండ్రులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థినిలు చదువులో రాణించడంతోపాటు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నంత చదువులో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించాలని ఆశాభావం వ్యక్తపరుస్తూ ఇలాగే విద్యార్థినిలు కష్టపడి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం వీరికి గుర్తించి పై చదువులకు అన్ని విధాలుగా తోడ్పడాలని వారు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని నాయకులు కాలనీవాసులు ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన నిరుపేద విద్యార్థినిలు విద్యార్థులు తమ ప్రతిభను చాటడంతో ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేశారు.


ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌసుద్దీన్, మీర్జా సిద్ధిక్ బేగ్, ఎండి అన్వర్ హుస్సేన్, ఎండి ఖలీల్, ఇస్మాయిల్, ఎండి అబ్బాస్, ఎండి రాహుఫ్ పాషా, ఎండి నసిర్, జానీ ,మొబీన్, బషీర్ ,సలీం ,షేక్ బాజీ, సర్దార్, అశ్రాఫ్, సుభాని, ఎండి బాబర్ , మంజూర్, మహమ్మద్ ఇంతియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్నారు మేయర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26,(వుదయం ప్రతినిధి):నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథులుగా 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ, సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ దంపతుల కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, మేకల వెంకటేష్, కోలన్ వీరేందర్ రెడ్డి, రాఘవేంద్రరావు, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి, కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో శివాని విశ్వరూపం..!




హనుమకొండ, ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): ఇంటర్ ఫలితాలలో అఖండ విజయాన్ని అందుకున్న శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ ఫలితాలలో మరోసారి విజయ దుందుభి మోగించి విశ్వరూపం చూపించారు. జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. గురువారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటి ఉత్తమ ర్యాంకులను కైవసం చేస్తున్నారు. కె. పృథ్వి రాజ్ 316, ఎం. మనోజ్ 756, డి.అఖిల్ 1719,బి.బన్నీ, జి. అరవిన్ 2570, గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ ప్రకటించిన %జీజుజు హీూ×చీూ% 2024 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ మంచి మార్కులు సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టీ. స్వామి, ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టీ. రాజు, ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి, అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు మరియు విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు.


# ఘనంగా మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ ఏప్రిల్ 26 (వుద యం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరుపుకున్నారు ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని భూపతి రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి తినిపించి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ భూపతి రెడ్డి యువసేన అధ్యక్షులు ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం, ముదిరాజ్ సంఘం, యువజన సంఘాలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సాల్వాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు వేడుకలలో వై కృష్ణారెడ్డి, మోతిలాల్ నాయక్, పర్వత్ రెడ్డి, సంజీవ యాదవ్ సురేందర్ రెడ్డి,, మట్ట వెంకటయ్య గౌడ్, కృష్ణ ముదిరాజ్, క్యాసరపు వెంకటయ్య, మల్లేష్, ఎర్ర శ్రీనివాస్, యాకూబ్ అలీ, రషీద్, అలీ, రాము, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఇంటర్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 26( వుదయం ప్రతినిధి): ఇంటర్ మీడియట్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణత సాధించిన నారాయణపేట పట్టణానికి చెందిన విద్యార్థినిలను శుక్రవారం జిల్లా కేంద్రం లోని సివిఅర్ భవన్ లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి వారిని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన బోయ.లహరిక, పోషల్ అనన్య, మహతిశ్రీ లు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ లో 470 మార్కులకు గాను 467మార్కులు సాధించి ప్రథమ శ్రేణి లో పాస్ కావడంతో ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకంటూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని,దానికి చేరుకోనేవరకు చదువును కొనసాగించాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను భారంగా భావించకుండా వారిని చక్కగా చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల కు తనవంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి. వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కోట్ల. రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పుర కౌన్సిలర్ ఎండి. సలీం, నాయకులు వెంకు గౌడ్,మసి పవన్, కుర్వ మనోజ్, మాజీద్, మైనొద్దీన్, హసనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# శివ నామ సప్త హాల్ లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు.



(వుదయం ప్రతినిది)కామరేడీ జిల్లా మద్నూరు ఉమ్మడి మండలం మొగ గ్రామంలో వారం రోజులపాటు శివనామ సప్తహ కార్యక్రమం నిర్వహించారు ప్రతిరోజు సప్తాహ కార్యక్రమంలో కీర్తన భజన హారతి కార్యక్రమాలు నిర్వహించినట్లు భజన వారికారులు తెలిపారు శుక్రవారం రోజున ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు వారికి భజన భక్తులు ఘనంగా సన్మానం చేశారు అనంతరం అన్న ప్రసాదము స్వీకరించారు ఈ కార్యక్రమంలో మద్నూర్ ఎంపీటీసీ రచ్చ కుశాల్ కుమార్ నాయకులు సాయి పటేల్ పరమేష్ పటేల్ నాగేష్ పటేల్ శివ పటేల్ బస్వంతు రావు పటేల్ శివ పటేల్ సాయి భక్తులు మూగ గ్రామస్ తులు పాల్గొన్నారు..

# అక్రమ నిర్మాణాలను పట్టించుకోని కార్యదర్శి



ఏప్రిల్ 26 రంగారెడ్డి జిల్లా మాడుగుల వుదయం ప్రతినిధి: అవురుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఎలాంటి ఆధారాలు లేకున్నా ఇండ్ల నిర్మాణాలు జరుగుచున్నాయి ఈ విషయం గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన చూసి చూడనట్టుగా ఉండటంవల్ల మా గ్రామ పంచాయతీకి రావాల్సినటువంటి చిర చర ఆస్తులను గ్రామపంచాయతీ కోల్పోవడం జరుగుతుంది ఇట్టి విషయాన్ని గ్రామ యువకులు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్య సమాధానంగా ఫోన్ స్విచాఫ్ చేసుకోవడం జరుగుతుందని ఫిర్యాదుదారులు కానుగుల లక్ష్మయ్య నా రోజు కొండల చారి పత్రిక ముఖంగా తమ ఆవేదనను వ్యక్తం చేశారు


# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.





ఖానాపురం ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి: మండలంలోని ధర్మారావుపేట గ్రామ మాజీ ఎంపిటిసి అర్కాల వనజవెంకటస్వామి దంపతుల కుమార్తె వివాహానికి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు లావణ్య స్వరంజన్ రావులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఓడిసిఎమ్ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, నాయకులు మల్లయ్య, సమ్మయ్య, రాజు, సురేష్, మల్లారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు భౌతిక దేహానికి పూలమాలవేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు



రాయపర్తి ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) : మండలం సన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రణధీర్ రెడ్డి తల్లి గాదె వినోద మరణిచగా వారి పార్దివ దేహనికీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యానాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పూలమాల వేసి,నివాళులర్పిచి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్న పాక ఎల్లయ్య, రే%శీ%టాల గోవర్ధన్ రెడ్డీ, సమ్మయ్య, నియోజకవర్గ యూత్ నాయకులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్ , గూగులోత్ యాకుబ్, దేదావత్ రామా, కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



వెల్దండ ఏప్రిల్ 26 (వుద యం ప్రతినిధి) నేడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీ ఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మునిసిపల్ చైర్మన్ సత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి ల తో కలిసి మాట్లాడారు జిల్లా కేంద్రంలో లక్ష మంది ముఖ్య నాయకుల తో రోడ్ షో కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లాలోని 164 గ్రామపంచాయతీలు 37 మున్సిపాలిటీల నుండి ఒక్కో మండలానికి 650 మంది ముఖ్య నాయకులు పాల్గొనాలని పేర్కొన్నారు నాగర్ కర్నూల్ బీ ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయమని ధీ మా వ్యక్తం చేశారు 120 రోజుల కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కొండూరి గోవర్ధన్ వెంకట్ రెడ్డి విజయ గౌడ్ వెంకటయ్య గౌడ్, జంగిలి నిరంజన్, శేఖర్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రావు కానుగుల జోగయ్య,, గుత్తి వెంకటయ్య, జంగిలి ప్రసాద్ ఆర్కే గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ భూపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం సోదరుడు



కల్వకుర్తి ఏప్రిల్ 26 (వుద యం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్దండ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి భూపతి రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి కి విచ్చేసిన సందర్భంగా సీఎం సోదరులు తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు వీరితోపాటు నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్మిచర్ల రమేష్, మేడిశెట్టి సురేష్, చిగుళ్లపల్లి శ్రీధర్ లు కలిసి శాలువాలు కప్పి సన్మానించారు

# పోలీస్ అధికారులు అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్







నారాయణపేట జిల్లా ఏప్రిల్ 26( వుదయం ప్రతినిధి): పోలీస్ అధికారులు అంకిభావంతో పనిచేస్తే గుర్తింపు వస్తుందని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లాలోని మక్తల్, మాగనూరు, ధన్వాడ, నర్వ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులలో నేరం చేసిన నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీసు అధికారులను, పిపి లు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించి రివార్డ్ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడంలో వారికి శిక్ష పడడానికి కృషి చేసిన పోలీసు అధికారులను సిబ్బందిని ప్రోత్సహించే విధంగా రివార్డులు, అవార్డులు, ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజల కోసం అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించడానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో పోటీపడి విధులు నిర్వర్తిస్తే రివార్డులు, అవార్డులు అవే వస్తాయి అని కష్టపడి అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని తెలిపారు. రివార్డ్స్ అవార్డ్స్ అందుకోవడానికి అధికారులు పోటీపడి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేయాలని, బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని ఎస్పీ సూచించారు. రివార్డు లు పొందిన అధికారులు డీఎస్పీ ఎన్ లింగయ్య, ఎస్ బిసిఐ రమ్ లాల్,మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ. భాగ్యలక్ష్మి రెడ్డి,మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి,నర్వ ఎస్ఐ కుర్మయ్య,ధన్వాడ ఎస్సై రమేష్. డి సి ఆర్ బి ఎస్ఐ సునీత,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి కృష్ణ,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బాలకృష్ణ. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ లు,వేణుగోపాల్, కబీర్, రామాంజనేయులు, రవీందర్ నాయక్ అందుకున్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

-ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 26: మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెల్పించాలి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య. బయ్యారం మండలం ఏజెన్సీ గ్రామాల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్, వెన్నం శ్రీకాంత్ రెడ్డి,,పిఏసిఎస్ చైర్మన్ మూల మదుకు రెడ్డి, మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, వీరారెడ్డి ,వేల్పుల శీను, రామచంద్రపురం గ్రామపంచాయతీ ఎక్స్ ఎంపీటీసీ గుగులోత్ మంగీలాల్ నాయక్ ఇంటికి రావడం జరిగింది,మండల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం ముమ్మరం చెసి బలరాం నాయక్ గెలుపు కోసం కృషి చెయ్యాలన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తొట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమస్యలకు పరిష్కారం బిజెపి

అలంపూర్ ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): దేశంలో ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందని బిజెపి పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అయిజ పట్టణంలో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. రామ మందిరం, 370 ఆర్టికల్, పెద్ద నోట్ల రద్దు కొత్త సంస్కరణలను తీసుకొచ్చిన ఏకైక పార్టీ బిజెపి అని తెలియజేశారు. కావున ఎంపి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జలగరి అశోక్, అసెంబ్లీ కన్వీనర్ తిరుమల్ రెడ్డి , మండల పట్టణ అధ్యక్షులు, గోపాలకృష్ణ, నరసింహయ్య శెట్టి, పట్టణ ప్రధాన కార్యదర్శి భగత్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ , నాయకులు తుంకుంట అంజి , భీమన్న, లక్ష్మణాచారి , ఉపేంద్ర, లోకేష్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేట అభివృద్ధి

**- పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణికా రెడ్డి**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 26( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా, పార్లమెంటు ఎన్నికల్లోకూడా హస్తం గుర్తుకు ఓటేసి ఆదరించాలని, నారాయణపేట ఎమ్మెల్యేడాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి ఓటర్లను కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇంటింటా ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపించినట్టే, పార్లమెంట్ ఎన్నికల్లో సైతంకాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి ని హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.మన పాలమూరు జిల్లా వాసి రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్నారని,వెనుకబడిన మన జిల్లా ను అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులకు లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు గాను 69 జి.వో ను అమలు చేస్తూ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ప్రతి ఆడబిడ్డ కు సంవత్సరానికి లక్ష రూపాయలు, అందించడమే కాకుండా 6న్యాయ గ్యారెంటీ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. పాలమూరు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా. వంశీ చంద్ రెడ్డి కి ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు పుర కౌన్సిలర్ ఎండి.సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జి. సుధాకర్,యూత్ జిల్లా అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి,నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్, సరాఫ్ నాగరాజు, డా. సాయిబాబు,బోయ. శరణప్ప,లిఖి రఘు,కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, మాజీ కౌన్సిలర్లు వినోద్, మారుతీ, బోయ రమేష్,యూసఫ్ తాజ్, మహిమూద్ ఖురేషి, అనిల్, ఎరుకలి వెంకట్రాములు,చిన్నయ్య,బండి ఆనంద్, కుర్వ మనోజ్, మసి పవన్,తదితరులు

# సెక్టోరల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) సెక్టోరల్ అధికారులు ఎన్నికల విధులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల గైడ్ లైన్స్ చదవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎన్నికల సెక్టోరల్ అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ సెక్టోరల్ అధికారికి ఎన్నికలకు సంబంధించిన విధులు తెలిసి ఉండాలని గైడ్ లైన్స్ చదవాలన్నారు తన పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలు పరిశీలించి లేని సదుపాయాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని తెలిపారు త్రాగునీరు విద్యుత్ మరుగుదొడ్లు సిసి కెమెరాలు వంటి వాటిని పరిశీలించాలన్నారు వేసవి కాలం దృష్ట్యా ఓటర్లు ఉదయం పూట సాయంత్రం పూట వచ్చే ఆస్కారం ఉంటుందని ఒకేసారి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏర్పాట్లు పరిశీలించు కోవాలని తెలిపారు ఉదయం పూట ఓటు హక్కు వినియోగించుకునే విధంగా విస్తృత ప్రచారం




నిర్వహిస్తున్నామని తెలిపారు పోలైన ఓట్ల వివరాలు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులకు పంపవలసి ఉంటుందని తెలిపారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ సెక్టో రల్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించు కోవాలనీ సరిగా అన్ని సౌకర్యాలు ఉన్నట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి శిక్షణ కార్యక్రమంలో పలు అంశాలపై వివరించారు ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ఆర్డీఓ లు మధుసూదన్ ఆనంద్ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



లక్షెట్టిపేట ఏప్రిల్ 26: (వుదయం విలేకరి):పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్ రావు ఆదేశాలమేరకు. లక్సట్టిపేట్ మున్సిపాలిటి లో ని ఐదవ వార్డ్ లో రెండవ రోజు ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. మరియు వార్డులోని ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి సత్వరమే ఆ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చెప్పి పరిష్కరిస్తామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ అధ్యక్షులు నవాబ్ ఖాన్ ,ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్,గరిసే రవి,ఆజ్జు,రియాజ్ మరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ**

బెల్లంపల్లి, ఎప్రిల్26 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండలంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే వినోద్, మాజీ మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ తాండూర్ మండలంలో కిష్టంపేట నుండి ఐబీ గుండా తాండూర్ వరకు ప్రజలకు అభివాదం చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించిన అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మహేందర్ రావు అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని ఆ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నచ్చే చెప్పినప్పటికీ కాంగ్రెస్ లో వారిని తెచ్చుకోవద్దని కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. దీంతో కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధమైన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ప్రచార రథానికి అడ్డుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం పోటా పోటీగా



నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ఎమ్మెల్యే వినోద్, ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ మాట్లాడుతూ టీపీసీసీ, జిల్లా పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేరిక నిర్ణయం తీసుకుంటామని కార్యకర్తలకు హామీ ఇచ్చి వెళ్లిపోయారు. అనంతరం అచ్చులపూర్ లో ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ. గతంలో ఇచ్చిన హామీలు ఎన్నికల కోడ్ అయిపోగానే అభివృద్ధి పనులు ప్రారంభిస్తానని అన్నారు. అభివృద్ధి కి పాడు పడే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ. నన్ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి తాండూర్ మండ లాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాటిస్తే తప్పదని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారింటిల్లో అన్నింటిని ప్రజలకు అందిస్తుందని చెప్పారు. గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. ప్రచారం లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, యువకులు కాకా అభిమానులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రామ దేవత విగ్రహ ప్రతిష్టాపన

**- గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి.**

ఖానాపురం ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి: మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా గ్రామ దేవత (బొడ్రాయి) యంత్ర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంను అశేష భక్తుల నడుమ వేద పండితుల సమక్షంలో కానీ విని ఎరగని రీతిలో గ్రామ దేవత బొడ్రాయి ప్రతిష్టాపన చేసినట్లు గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ముంజాల సాయిలు, ప్రధానకార్యదర్శి పిన్నపురెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24, 25, 26న వివిధ రకాల పూజలు హోమాలు నిర్వహించి శుక్రవారం ఉదయం 11:29 నిమిషాలకు యంత్ర ప్రస్థాపన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేలాది భక్తుల నడుమ వేద పండితుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు వారు తెలుపుతూ, దాదాపుగా గ్రామదేవత బొడ్రాయి 9 ఫీట్ల హైట్ లో విగ్రహ ప్రతిష్టాపన చేయడం మన జిల్లాలోని రాష్ట్రంలోని మనదే ఇంత ఐట్లో ప్రతిష్టాపన చేయడం తొలిసారి అవుతున్నట్టు వారు తెలుపుతూ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం సాయంత్రం గ్రామ దేవత బొడ్రాయి వద్ద ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి పిల్లాపాపలు



ఆయురారోగ్యంతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఇంటిల్లి పాదితోపాటు ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు ఇరుక్కు కోటేశ్వర్ రావు, బండి వెంకన్న, కోశాధికారి కొట్టెం నరసయ్య, సభ్యులు ముసుకు మోహన్, పెండ్లి రాములు, గోవింద రవి, మునిందర్ తోపాటు సభ్యులు అన్ని కుల సంఘాల బాధ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన చీటూరి అశోక్..!

**- వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశించి భంగపడ్డ చీటూరి!**

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగ్గారెడ్డి.!**



హనుమకొండ, ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి) : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చీటూరి అశోక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రోజున హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశించి చీటూరి భంగపడ్డారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు సారథ్యంలో అశోక్ తో పాటు ఆయన అనుచరులు కూడా బీజేపీలో చేరారు. ఈ సంధర్భంగా చీటూరి అశోక్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ తనను మోసం చేసిందన్నారు. నోటిఫికేషన్కు ముందు వరకు తనకే వరంగల్ పార్లమెంట్ సీటు ఇస్తామని బీజేపీ నేతలు నమ్మ బలికారన్నారు. బీఆర్ ఎస్ ఎమ్మెల్యేగా ప్రజల చేతిలో దారుణంగా ఓటమి పాలయిన ఆరూరి రమేశ్కు టికెట్ కెటాయించారన్నారు. పార్టీ కోసం తాను చేసిన సేవలను కూడా పార్టీ నేతలు పట్టించుకోక పోవడం చాలా ఆవేదనకు గురి చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన పాలనా దక్షతతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని చీటూరి అశోక్ అన్నారు.

# జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఆర్టీసీ కండక్టర్ కుమారుడు





చెన్నరావుపేట . ఏప్రిల్. 26 (వుదయం ప్రతినిధి): నర్సంపేట: ఆర్టీసీ నర్సంపేట డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న ఎండీ. జానీపాషా కుమారుడు అష్రఫ్ పాషా అండర్ -16 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎన్నికై, ఈనెల 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీకాంత్ అరోరా స్టేడియంలో తన సత్తా చూపించబోతున్నట్లు అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టీ యూ. సీ- స్టాపు అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్. డబ్ల్యూ. యూ) నర్సంపేట డిపో నాయకులు గొలనకొండ వేణు శుక్రవారం మీడియాకు తెలిపారు. అష్రఫ్ ప్రస్తుతం లక్నెపల్లి బిట్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుచున్నాడు. గత నెల హైదరాబాద్ లో జరిగిన అండర్-16 సెలెక్షన్ పోటీలలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వందలాది క్రికెట్ ఆటగాళ్లకు సెలక్షన్స్ నిర్వహించారు. దానిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన అష్రఫ్ పాషా తెలంగాణ రాష్ట్రం నుండి ఒకే ఒక్క ఆటగాడిగా ఎన్నికవ్వడం విశేషం. ఆయన బ్యాటింగే కాకుండా ఆల్ రౌండర్ స్థాయిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీకాంత్ అరోరా స్టేడియంలో ఈనెల 29, 30 తేదీలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించబోతున్నాడు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈనెల 29, 30 తేదీలలో అష్రఫ్ ఆడబోయే మ్యాచ్ లో విజయం సాధించాలని కోరుకుంటున్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరకుండా అడ్డుకున్నారు

**- ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు**

బెల్లంపల్లి, ఎప్రిల్26 (వుదయం ప్రతినిధి): పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీలో 200 మందితో చేరేందుకు సిద్ధమైన తమను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొందరు కావాలని అడ్డుకోవడం సరికాదని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుండి చేరికలు జరుగుతున్న కావాలని కొందరు తాండూర్ మండల నాయకులకు ఎంపీ అభ్యర్థి ని తప్పుదోవ పట్టిస్తూ ఎంపీ అభ్యర్థి గెలుపు కంటే వారి స్వార్థ రాజకీయాలకె ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. అగ్రనేత కేసి వేణుగోపాల్ ఆదేశాలను కాతరు చేయకుండా స్థానిక నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసమే కార్యకర్తలను ఉసిగొల్పి తమను కాంగ్రెస్ పార్టీలో చేరుకోకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. గతంలో తాము ఎన్నో సంవత్సరాలు పాటు కాంగ్రెస్ పార్టీలో ఉండి, కష్టకాలంలో పార్టీకి ఎంతో సేవ చేశామని, పార్టీని



బలోపేతం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డామని గుర్తు చేశారు. టిపిసిసి అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం ఉత్సాహంగా ముందుకు వస్తే కొందరు కావాలని ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ ఓటమికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో మాజీ మంత్రి వేణుగోపాల చారి మహేందర్ రావుకు ఫోన్ చేసి ఎలాంటి నిర్ణయం తీసుకోవద్దని రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని చెప్పారు. సమావేశంలో సీనియర్ నాయకులు కాకా సేవ సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి శంకర్ గౌడ్, జైన సాంబయ్య, మాజీ సర్పంచి ఉమరాణి, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకైనా తీన్మార్ మల్లన్నను గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీగా గెలిపించండి..



రాయపర్తి ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): నిరుపేద ప్రజల పక్షాన గర్జించే సింహంలా.. ప్రజలను చైతన్యం పరుస్తూ వారి గోడును పాలక ప్రభుత్వాలకు వినిపిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా పేదోడి పక్షాన.. సమస్యల సాధన కోసం కృషి చేస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరి ఖిల్లా ముద్దుబిడ్డ అయిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను ఇటీవల నూతనంగా ఏర్పడ్డ పాలక ప్రభుత్వం నేషనల్ కాంగ్రెస్ పార్టీ.. ఇక నీ గొంతు.. ప్రజా పక్ష గొంతుకై చట్టసభలో పాలుపంచుకొని నిరుపేద ప్రజలకు మరింత సేవ చేయాలని.. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ,గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీకి జరిగే ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న పేరును ఎఐసిసి జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ తీన్మార్ మల్లన్న పేరును ప్రకటించిన సందర్భంగా హన్మకొండలో హరిత హోటల్ లో తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గాడి పెల్లి యాకన్న మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువతో సన్మానించారు.

# ఇంటింటి ప్రచారం లో నాని సోదరి దనలక్ష్మి.

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): సప్తగిరి పంచాయతీ పరిధిలోని మహా గణపతి ఎస్టీ కాలనీ, అంబేడ్కర్ కాలనీ, బాలకృష్ణా పురం లో పర్యటించిన చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులి వర్తి నాని సోదరి దన లక్ష్మి ఇంటింటి ప్రచారం నిర్వహించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ పులివర్తి నాని కి ఎంఎల్ఏ గా సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని పులి వర్తి నాని ఎంఎల్ఏ గా, రాష్ట్ర ముఖ్య మంత్రి గా చంద్రబాబునాయుడు ను గెలిపిస్తే చంద్రగిరి నియోజకవర్గం,రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ అధ్యక్షుడు జడారెడ్డి, భాస్కర్ రెడ్డి, అల్లా బాష, సుబ్బు యాదవ్ సురేష్ నాయుడు, చలపతి, వెంకట సుబ్బమ్మ, హరిక్రిష్ణ, మాతయ్య, నారాయణ, గోపాల్, ఏసు పాదం, విమల, అశోక్. రవి తదితరులు ఉన్నారు.

# దుర్గా సప్తశతి చండీ హోమం గోడ పత్రిక ఆవిష్కరణ

**- గోడ పత్రికను ఆవిష్కరించిన డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు**

హైదరాబాద్ ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): సనాతన హైందవ ధర్మం అందించిన యజ్ఞలు హోమాలు సకల జనుల శుభం కొరకే అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.ప్రకృతి ఆరాధనలో , హోమాలు యాగాది క్రతువులు ప్రధానమైనవని ఆయన అన్నారు. ఏళ్ల తరబడి తపస్సులు చేసి సాధించి ,మహా ఋషులు మనకు అందించారని ఆయన పేర్కొన్నారు. శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ శివ స్వామీజీ వారి మంగళ శాసనాలతో శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి అంతర్జాతీయ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ ఏడాది జూన్ 14న అష్టోత్తర హోమ గుండాత్మక చండీ హోమం నిర్వహించ తలపెట్టారు. శుక్రవారం నాడు కొత్తపేటలోని శ్రీ శైవ క్షేత్ర పీఠం లోని ఇందుకు సంబంధించిన గోడపత్రికను ముఖ్య అతిథిగా పాల్గొని డాక్టర్ వకుళాభరణం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనిత శక్తి నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హైమ, శ్రీ శైవ క్షేత్ర పీఠం



మేనేజర్ వి.కోటేశ్వరరావు, ధర్మో రక్షితి రక్షితః ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఎల్ వి.కుమార్, ఆనంద్ బాబు, నేషనల్ డైరెక్టర్ సత్యలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు నకిరేకంటి రేణుక, మధుసూదన్ గౌడ్, తదితరులు ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# 108లో మహిళా ప్రసవం

ముధోల్, ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి): తానూర్ మండలం తోండలా గ్రామానికి చెందిన లక్ష్మి (విట్టోలి)కి గురువారం రాత్రి పురిటినొప్పులు రావడంతో 108 సిబ్బంది సమాచారం అందించారు.

పురిటి నొప్పులతో బాధపడుతున్న లక్ష్మికి ఆసుపత్రికి తరలించి క్రమంలో దౌలతాబాద్ గ్రామ సమీపంలో 108 అంబులెన్స్ లో సుఖప్రసవం జరిగి రెండవ కాన్పులో పండంటి మగ బిడ్డను జన్మనిచ్చింది.

తల్లి బిడ్డను సురక్షితంగా ఉన్నట్లు 108 సిబ్బంది ఈఎంటి పండరి, పైలట్ చంద్ర శేఖర్ తెలిపారు. వైద్య చికిత్స కోసం ముధోల్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.

# రాములోరికి మొక్కి..గంగమ్మ ను పూజించి..



పాలేరు ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన శ్రీ సీతారామ ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుల వేదాశీర్వచనం పొందారు. అనంతరం ఇదే గ్రామంలో గంగమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ వేడుక కు హాజరై.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి..మొక్కుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ జూకూరీ గోపాలరావు, నాయకులు నెల్లూరి భద్రయ్య, బజ్జూరి వెంకటరెడ్డి, జొన్నలగడ్డ రవి, , రామ్మూర్తి నాయక్, హాఫీజ్ ఉద్దీన్, కొప్పుల చంద్రశేఖర రావు, శ్రీనివాసరెడ్డి, తమ్మినేని నవీన్, సూర్య నారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, సెట్ రామ్ నాయక్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ట్రోల్స్ పై జరిగే సెమినార్ ను జయప్రదం చేయండి.

పి.డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్..



ఖమ్మం ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): సామాజిక మాధ్యమాలలో మహిళలపై దాడులు విద్యార్థుల పాత్ర అనే అంశంపై ఈ నెల 27న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో సదస్సు నిర్వహిస్తున్నట్లు పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు...

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ..కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చాక ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా మహిళలపై దాడులు పెరిగాయన్నారు.. సామాజిక మాధ్యమాల కేంద్రంగా మహిళలపై విషపూరిత ప్రచారం చేయడం తో పాటు విద్వేషాలు రగిలించడం చేస్తున్నారన్నారు. సామాజిక మాధ్యమాలే లక్ష్యంగా జరిగే విషపూరిత ప్రచారంలో విద్యార్థులు అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సామాజిక మాధ్యమాలలో ఎక్కువగా ఉండే విద్యార్థిని విద్యార్థినిలు మహిళలపై జరిగే అకృత్యాలపై ఎండగట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా నేటి విద్యార్థి మరియు యువత పై ఉందన్నారు. సామాజిక మాధ్యమాల్లో మహిళా ల పై జరిగే ట్రోల్స్ మరియు విష ప్రచారంపై ఈ నెల 27న ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమనికి ముఖ్యవక్తులుగా ప్రొఫెసర్. గుమ్మడి అనురాధ ప్రిన్సిపాల్ బషీర్బాగ్ లా కాలేజ్ ఓయు, నామాల ఆజాద్ పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పి.శోభ పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు

,కే .పృధ్వి పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు హాజరవుతున్నట్లు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యూ నాయకులు సందీప్, శ్రీను, అనిల్, నరేందర్, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలన్నీ ఏకమై కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి



ఖమ్మం, ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి ):కేసీఆర్ ఆశీర్వదించి,బీఫామ్ ఇచ్చి మీ వద్దకు పంపారు.. బీసీలంతా సమైఖ్య%శీ%గా కలసి మెలసి పని చేసి తనను గెలిపించి మళ్లీ పార్లమెంట్ కు పంపాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో గురువారం జరిగిన యాదవుల ఆత్మీయ సమావేశంలో నామ మాట్లాడారు. యాదవులతో తనకు అవినాభవ సంబంధం ఉందని, యాదవులు మాట ఇస్తే వెనక్కిపోరని అన్నారు. వారికి మంత్రి పదవి ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని కులాలు కలిసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తన కన్న బిడ్డల కంటే మిన్నగా దివంగత చిత్తారు శ్రీహరి యాదవ్ కోరిక మేరకు ఆయన కుమార్తె ను లక్షల డోనేషన్ కట్టి ఎంబీబీఎస్ చదివించానని చెప్పారు. గత ఎన్నికల్లో కూడా యాదవులు తనకు మద్దతుగా నిలిచారని , ఈ ఎన్నికల్లో కూడా తనకు మద్దతుగా నిలిచి, తనను మంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణం ను కుట్రతో పదవి నుంచి దించిన కాంగ్రెస్ కు యాదవులు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కలిసి కడుపు మంటతో ఈ పని చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు సాదించగల సత్తా , ధైర్యం ఉన్న నామకు ఆశీస్సులు అందజేయాలని అన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ గడి దొరకు , రైతు బిడ్డ నామకు మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీసీలంతా ఐక్యంగా నామకు మద్దతుగా నిలవాలన్నారు. ఓటేసినందుకు కాంగ్రెస్ బీసీలపై కక్ష గట్టిందని, కుట్ర చేసి, బీసీ బిడ్డ కూరాకుల నాగభూషణం ను పదవి నుంచి తొలగించారని తెలిపారు. కేసీఆర్ 10 ఏళ్ల అద్భుత పాలనలో 86 బీసీ కులాలకు హైదరాబాద్ లో విలువైన స్థలాలు ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణం ను, నామను, వద్దిరాజు రవిచంద్ర ను శాలువా తో సన్మానించారు. యాదవ్ సంఘం నాయకులు చిత్తా రు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చిలకల వెంకటనర్సయ్య యాదవ్, మేకలసుగుణారావు,కూరాకుల వలరాజు, మీగడ శ్రీనివాసరావు, తుమ్మ రాంబాబు, కోడి లింగయ్య, చిత్తారు ఇందుమతి, చింతలచెర్వు లక్ష్మీ, పద్మ, విజయలక్ష్మి, అమరబోయిన లింగయ్య, మొర్రిమేకల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలు చెల్లింపులు లేక కంప్యూటర్ ఆపరేటర్ల పడిగాపులు

## జీతాల కోసం కంప్యూటర్ ఆపరేటర్ల ఎదురుచూపులు

## వేతనాలు లేక కంప్యూటర్ ఆపరేటర్ ల వెతలు



మధిర ఏప్రిల్ 26 ( వుదయం ప్రతినిధి):ముదిగొండ మండలం ఎంపీడీవో ఆఫీస్ ప్రజా పాలన అప్లికేషన్లు ఆన్లైన్ చేసిన ఆపరేటర్లకు చెల్లింపులో జాప్యంపై కంప్యూటర్ ఆపరేటర్ లు గుర్రుగా ఉన్నారు.ముదిగొండ మండల పరిధిలోని ప్రజాపాలన ద్వారా సేకరించిన అప్లికేషన్లను యుద్ధ ప్రాతిపదికన ఆన్లైన్ పూర్తిచేసిన కంప్యూటర్ ఆపరేటర్లకు ఎదురుచూపులు తప్పడం లేదు. మండల పరిధిలో ప్రజాపాలన ద్వారా సేకరించిన దరఖాస్తులు ఆన్లైన్ చేసేందుకు పలు గ్రామాలలో, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, మహిళలు ఆన్లైన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేశారు. పూర్తి చేసిన ఆపరేటర్లకు డబ్బులు చెల్లించలేదు.దీంతో మండల ఆఫీసులు, చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. ఆపరేటర్లకు చెల్లించవలసిన పైసలు చెల్లించినా ముదిగొండ మండలం ఎంపీడీవో ఆఫీస్ లో మాత్రం జాప్యం జరుగుతోంది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కంప్యూటర్లు, ల్యాప్టాప్లను అద్దెకు తీసుకొచ్చి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేశామని, ఒక్కొక్కరికీ రూ. 5వేల నుంచి రూ.10వేలు చెల్లించాల్సి ఉంది. రెండునెలలు క్రితమే ఎండోమెంట్ ఫామ్స్ డబ్బు లు చెల్లించినట్లు సంతకాలు సేకరించి, మీ అకౌంట్ లో పనిచేయట్లేదని చెక్కు రాయాలని చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని, కొంతమందికి చెల్లించారు, మరి కొంతమందిని గత ఏడు రోజుల నుండి ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ తిరుగుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని కంప్యూటర్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రావలసిన డబ్బులు వెంటనే చెల్లించాలని ఆపరేటర్లు వాపోతున్నారు.

# ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి



ఖమ్మం, ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) : ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే అన్నారు. గురువారం ఎన్నికల సాధారణ పరిశీలకులు లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ %a% మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. మీడియా సర్టిఫికేషన్ %a% మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రచారానికి ప్రకటనలు, పెయిడ్ న్యూస్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా చూపాలన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అధికారులు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ నాగేశ్వరరావు



ఖమ్మం ఏప్రిల్ 26( వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గురువారం రఘు నాథపాలెం మండలం లోని పలు గ్రామాల్లో పర్యటించి పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.రాములు తండాలో నూతన వధూ వరులు భూక్యా రాజా ను దీవించగా,బద్యా తండాలో నూనావత్ మహేష్ - స్వాతి గారి తో పాటు మాలోత్ పవన్ - శైలజ లను ఆశీర్వదించారు. మంగ్య తండాలో గుగులోత్ కృపా జ్యోతి - సుమన్ లను, కోయచలకలో గొర్రె కృష్ణయ్య - రాధమ్మ కుమారుడు సతీష్ - కావేరి లను నామ గారు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, ఉప్పల వెంకట రమణ, తండాల పెద్దలు నూనావత్ పెంట్యా, నూనావత్ లకుపతి, దస్రూ, బాణోత్ లాల్ చంద్, బాణోత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో.. ప్రారంభోత్సవాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల



ఖమ్మం ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల గొల్లగూడెం రోడ్డు నందురాఘవయ్య నగర్-6 లో కనపర్తి వెంకటేశ్వర్లు నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన అనంతరం 15డివిజన్ పుట్టకోట లో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనీ 15 డివిజన్,అల్లిపురం కార్పొరేటర్ రావూరి కరుణ-సైదుబాబు జన్మదిన వేడుకల్లో జరిపి వైరా రోడ్డు ఎదురుగా ఉన్న అర్బన్ పోలీస్ స్టేషన్ శ్రీ నగర్ కాలనిలి లో %=.ఐ.×.ూ% బ్రాంచ్ నీ ప్రారంభించి, రఘునాథపాలేం మండలం రాంక్య తండా లో ధ్వజస్థంభం(నాభిశిల) నూతనం గా నిర్మించిన రామాలయం లో సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,చేనేత , సహకార, టెక్స్ టైల్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సాదు రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు గుత్తా వెంకటేశ్వరావు , కార్పొరేటర్లు రావూరి కరుణ-సైదబాబు,కమర్తపు మురళి,చావా నారాయణరావు,ఆళ్ల అంజిరెడ్డి, తల్లాడ రమేష్,తుంపాల కృష్ణమోహన్,దిరిశాల వెంకటేశ్వర్లు, నల్లమల ఆనంద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు స్ట్రాంగ్ రూముల ఏర్పాటు పనుల పరిశీలన

ఖమ్మం, ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు పనులను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జిత్ సింగ్ లు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఖమ్మం లోకసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు కళాశాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ, పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు, అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్ల ప్రవేశం, ఇవిఎం ల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలు, లైటింగ్, బ్యారికేడ్లు, పార్కింగ్, మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు చేపట్టిన చర్యలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం ల భద్రతకు ర్యాక్ లను పరిశీలించి, ఆయా సెగ్మెంట్ల ఇవిఎం లు పట్టేంత సంఖ్యలో ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒక్కో సెగ్నెంట కు ఒక్కో కలర్ కోడ్ పెట్టి, ఆ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇవిఎం రవాణా సిబ్బంది టీ షర్టులు అదే కలర్ లో ఉండి, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనరేటర్ సదుపాయం ఉండాలని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి సూచనలు చేశారు. ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి,

శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, శిక్షణ ఐపీఎస్ పి. మౌనిక, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, ఎస్ఇ ఆర్ అండ్ బి శ్యామ్ ప్రసాద్, ఎస్ఇ ట్రాన్స్కో సురేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి

బీ ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



పాలేరు ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తీరును పార్లమెంట్ ఎన్నికల్లో ఎండగడుతూ తన విజయానికి సహకరించాలని బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కోరారు. పాలేరులో గురువారం మండల అధ్యక్షులు వేముల వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ కార్యకర్త ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ హయాంలో అమలైన పథకాలను వివరించాలని, అదటే సమయాన కాంగ్రె మోసాలను ఎండగట్టాలని సూచించారు.

# మంత్రి పొంగులేటి తో కలిసి రఘురాం రెడ్డి పర్యటన



పాలేరు ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ముమ్మరంగా పర్యటించారు. పోలిశెట్టి గూడెంలో కోదండ శ్రీ రామాలయం, రాంక్యాతండాలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు హాజరై.. ప్రత్యేక పూజలు చేశారు. హరిత గార్డెన్స్ లో కైకొండాయి గూడెం కు చెందిన నాగటి ఉపేందర్ కుమార్తె వివాహానికి హాజరై దీవించారు. శ్రీ లక్ష్మీ చంద్ర గార్డెన్స్ లో కొత్తకొండ కొండల్ రావు కుమార్తె, లక్ష్మీ గార్డెన్స్ లో గుండా దామోదర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. దానవాయిగూడెంలో చిన్నారి శుభకార్యానికి వెళ్లి దీవించారు.

# సొంతగూటికి చేరిన సీనియర్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నేతలు



ఖమ్మం ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి):హైదరాబాద్ గాంధీభవన్లో శుక్రవారం పలు ముఖ్యనేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కొత్తగూడెం నుండి ఎడవల్లి కృష్ణ, సత్తుపల్లి నుండి మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, రామచంద్రనాయక్, కామేపల్లి జడ్పీటీసీ బాణోత్ ప్రవీణ్ కుమార్ నాయక్ హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేరికల కమిటీ చైర్మన్ జగ్గారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరు అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన విషయం అందరికి విదితమే.ఏది కాంగ్రెస్ పార్టీ ని వీడి మళ్ళీ బీ ఆర్ ఎస్ లో చేరి తిరిగి సొంత పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు.

# నూతన జ్యువెలర్స్ షాప్ ను సందర్శించిన మంత్రి పొంగులేటి, రఘురాం రెడ్డి



సత్తుపల్లి ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి)స్థానికంగా నూతనంగా ప్రారంభమైన శ్రీ శ్రీనివాస జ్యువెలర్స్ షాపును రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం సాయంత్రం సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి వెళ్లి..పరిశీలించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, మంచి ఆదరణ తో పేరు గడించాలని నిర్వాహకులు బీ.శ్రీనివాసరావు కు సూచించారు. సత్తుపల్లి లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మంత్రిని కలవగా..ఖమ్మం ఎంపీగా రఘురాం రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.

# బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించండి

**– బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య**



యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో బిజెపి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి తిరుగుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటేనే దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మూడోసారి మోడీ ప్రభుత్వం 400 సీట్లతో అధికారంలోకి వస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కొనతంనాగార్జున్ రెడ్డి దొంతి నరసింహారెడ్డి
గౌరు శ్రీనివాస్ పట్టణ నాయకులు మరాఠీ అంజయ్య .జక్క మోహన్ రెడ్డి ముత్తినేని తిరుమలేష్ మామిడాల యాకేష్.చాడ మంజుల. జిలకల దశరథ.ఎడ్ల రామ్ .కందుకూరి ప్రకాష్ . నిలిగొండ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఈత కు వెళ్లి తండ్రి కొడుకులు మృతి



యాదాద్రి భువనగిరి / ముటకొండూరు : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : శుభకార్యానికి బంధువు ఇంటికి వచ్చిన చుట్టాలు ఇతకు వెళ్ళిన తండ్రి కోడుకులు మృత్యువాత పడ్డారు. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు (యం) మండలం రాయిపల్లికి చెందిన బోడ నరేష్ (42), సాయికుమార్ (11) మోటకొండూరు మండలంలోని చాడ లో సమీప బంధువుల ఇంట్లో జరిగే ఎల్లమ్మ పండుగకు శుభకార్యానికి హాజరై మధ్యాహ్నం సమయంలో పిల్లలకు ఈత నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కోడుకులు మృతి చెందారు. వ్యవసాయ బావి వెలుపల ఉన్న పెద్ద కుమారుడు అరుపులు కేకలు వేయడంతో గ్రామస్థులు చెరుకోని రక్షణ, సహయక చర్యలు చేపట్టినప్పటికి అప్పటికే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు, ఫైర్ సిబ్బంది చెరుకోని శవాలను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు. కోడుకు శవం దోరకగా తండ్రి శవం దోరకాల్సి ఉంది. పండుగ రోజు ఇలాంటి ఘటన జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# మాదిగల మద్దతు బిజెపికే - మూటకొండూరు మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాదిగ



యాదాద్రి భువనగిరి / ముటకొండూర్ : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ముందుకు సాగుతూ మాదిగ జాతి నీ అవమానపరిచిన కాంగ్రెస్ టీఆర్ఎస్ మోసాలు ఎండ కడుతూ ఏబిసిడి వర్గీకరణకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇవ్వడంతో జాతి ఇప్పటికైనా మేల్కొని బిజెపికి మద్దతిస్తుంది భువనగిరి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కి మద్దతిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయగలరని కోరుతున్నాం మాల కులస్తులకు మద్దతిస్తున్న కాంగ్రెస్ మాదిగలను పైకి రానీయకుండా అడ్డుకోవాలి అని గత పది సంవత్సరాలు పరిపాలించిన %బ=ూ% ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గంలో ఒక మాదిగ జాతి బిడ్డకు కూడా అవకాశం ఇవ్వలేదు ఈ రెండు పార్టీలు జాతిని అవమానపరిచాయికనుక జాతికి భరోసా ఇచ్చిన మోడీ కి మద్దతిస్తూ తెలుపుతునాము అని తెలిపారు.

# గీతాకార్మికుడికి తీవ్రగాయాలు

**పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు**



నర్సంపేట (వుదయం ప్రతినధి) :ఖానాపురం మండల కేంద్రానికి చెందిన చెందిన కత్తి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం మధ్యాహ్నం సమయంలో తాడిచెట్టు ఎక్కుతుండగా కాలుజారి పడి తీవ్రగాయాలపాలయ్యాడు. బాధితుడి వృత్తి రిత్యా తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారికిందపడ్డాడు.ఈక్రమంలో కుడి చేయి విరిగి తీవ్ర గాయాలు పాలయ్యాడు.క్షతగాత్రుడిని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. కాగా గాయపడిన కత్తి శ్రీనివాస్ గౌడ్ ను మోకుదెబ్బ నాయకులు పరామర్శించారు.ఈకార్యక్రమంలో గౌడజనహక్కుల పోరాట సమితి మోకు దెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకన్నగౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వరు గౌడ్ , మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగే మల్లేష్ గౌడ్ , జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్, ఖానాపురం మండల అధ్యక్షుడు మెరుగు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# లంక శేఖర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేసిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్.



కరీంనగర్, ఏప్రిల్26 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 03 కి చెందిన లంక శేఖర్ (52) పై శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీట్ ఓపెన్ చేశామని ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగచేస్తూ ప్రజల శాంతికి భంగం కలిగించడమే కాకుండా, బెదిరింపులకు గురిచేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ప్రతిపాదన మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ అనుమతించగా రౌడీ షీట్ ఓపెన్ చేసి అతని కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇప్పటి వరకు నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

# 24 లక్షల రూపాయలతో శ్రీ మత్స్యగిరి రైతు సంఘం నూతన భవనం ప్రారంభోత్సవము



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం వారి నూతన భవనం ప్రారంభించడం జరిగినది.ఈ రైతుల స్వంత భవన నిర్మానానికి 24 లక్షల రూపాయలను ఆర్థిక సహకారం అందించిన రైతన్నల మాతృ సంస్థ,మదర్ థెరిస్సా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్,ఉమ్మడి నల్గొండ జిల్లా డైరెక్టర్ ఫాదర్ జూలియన్ పొలిసెట్టి ఈ సందర్భంగా ఫాధర్ మాట్లాడుతూ, నేటి కల్తీ ఆహారాలను నిరోధించుటకు రైతులంతా సేంద్రియ వ్యవసాయం చిరు ధాన్యాల పంటల వైపు మొగ్గుచూపి, నాణ్యమైన ఆహారాలను తీసుకోవాలని,ఆర్థికంగా బలపడాలని తెలియజేశారు.నా బార్డు పెద్దలు మాట్లాడుతూ,రైతన్నల స్వతహాగా సమస్యలపై పరిష్కార మార్గాలు, ఆర్థిక ఎదుగుదలకు ఈ %ఖీూ% లు సమిష్టి కూటమిగా ఉద్భవించాయని తెలియజేశారు.రైతుల కోసం నాబార్డు వారు ఎన్నో రకాల వ్యక్తిగత,సంఘ కూటమి ల సబ్సిడీ ,వ్యాపార మార్గాలకు వేధికలుగా నిలిచాయని,అందుకు ఈ యొక్క %ఖీూ% లు వినియోగించు.

# కరీంనగర్ లో పోలీసుల విస్తృత తనిఖీలు.



కరీంనగర్, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి):లోకసభ ఎన్నికలు సమీస్తున్నందున పోలీసులు మరింత పటిష్ట చర్యలు చేపడుతున్నారు. అక్రమంగా డబ్బు, మద్యం , గంజాయి మరియు ఇతర పంపిణీ వస్తువుల రవాణా అడ్డుకునేందుకు కరీంనగర్ లోని బస్ స్టాండ్ , రైల్వే స్టేషన్, వాహన తనిఖీలు ఇతర రద్దీ ప్రదేశాల్లో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడి పట్టుబడ్డ వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ ప్రచారం

**బిబి పాటిల్ ప్రచారంకు బ్రహ్మరథం**
**దారిపొడవునా నీరాజనం..**
**ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా**
**బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరిన ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియ**





జహీరాబాద్, ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ కు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ఆయనకు నీరాజనం పలికారు. కోహిర్ మండలం, జహీరాబాద్ రూరల్, మొగుడంపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో బిబి పాటిల్ ప్రచార రథంతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఆయా మండలాల నాయకులు, ముఖ్యులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రచార రథం నుంచి బిబి పాటిల్ అభివాదం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. కొత్తూర్ లోని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ను ప్రారంభించారు. కోహిర్ లో శివాజీ విగ్రహంకు , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. గురుజువాడ లో బస్వేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మాద్రి లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ మాట్లాడారు. ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన ఘనత మోదీకే దక్కిందని పేర్కొన్నారు. పేద, అట్టడుగు వర్గాల ప్రజల కు బిజెపి మోడీ ప్రభుత్వం చేయూతనిచ్చిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మోదీ నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. జాతీయ రహదారులు అభివృద్ధి, రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, తదితర అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని చెప్పారు. ఈసారి భారీ మెజారిటీతో గెలిపించి మోదీ కి జహీరాబాద్ పార్లమెంట్ సీటును బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త బిజెపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దేశంలో బిజెపి 400 పైగా స్థానాలను కైవసం చేసుకుంటుందని, అందులో జహీరాబాద్ సీటు కూడా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
లిబిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరిన ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియబిజెపి లో చేరిన ఝరసంగం ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియ బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బిబి పాటిల్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎన్నికల కోడ్ వేళా వాహనాల తనిఖీలో నగదు సీజ్.

**–ట్రైని ఐపీస్ పందరి చేతన్.**
**–సీఐ రవి కుమార్.**




మహబూబాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సిఐ(ట్రైనీ ఐపీఎస్)పండరి చేతన్, గార్ల ఎస్ ఐ జినత్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది కలిసి గార్ల–సత్యనారాయణపురం క్రాస్ రోడ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా మహబూబాబాద్ – ఇల్లందు రహదారి పై పోలీసులకు టూ వీలర్ పై ప్రయాణించే వ్యక్తి అనుమానస్పదంగా వెళుతుండగా అతన్ని చెక్ చేయగా డెబ్బై వేల రూపాయలు నగదు దొరికినది,అతని దగ్గర అ డబ్బులులకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేనందున ఆ నగదును సీజ్ చేయడం జరిగినది.

# జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్ల లలో 14 మంది అభ్యర్థులు , 18 నామినేషన్లు తిరస్కరణ

**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు**




జహీరాబాద్, ,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్ల లలో 14 మంది అభ్యర్థులు , 18 నామినేషన్ లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు 68 సెట్లు వివిధ పార్టీల అభ్యర్థులు , స్వతంత్ర అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు . ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకుల గోపాల్ జి తివారి. ఐఏఎస్ సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు , 18 నామినేషన్ లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్. ట్రేనింగ్ కలెక్టర్. మనోజ్. అభ్యర్థులు పాల్గొన్నారు.

# పక్కాగా పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్

**: కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి రాండమైజేషన్ ప్రక్రియను పర్యవేక్షించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు**




కరీంనగర్, ఏప్రిల్26(వుదయం ప్రతినిధి):పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్ పక్కాగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండనైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా నిర్వహించారు. ఈ ప్రక్రియను కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షించారు. సాఫ్ట్వేర్ పనితీరు.. పోలింగ్ సిబ్బంది అలాట్మెంట్ వివరాలను టెక్నికల్ మేనేజర్ ను పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందిని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారు.. అని వివరంగా తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సెకండ్ రాండనైజేషన్ ద్వారా అలాట్ చేశామని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీఓ లను మొత్తం 5066 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అలాట్ చేశామని చెప్పారు. వీరికి ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధ్యత యుతంగా అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, సీపీఓ కొమురయ్య, డీఐఓ శివరాములుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కొల్చారం మండలంలో నీలం ప్రచారం

నర్సాపూర్,,ఏప్రిల్ 26(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలం, కొల్చారం మండలం పలు గ్రామాలలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సినిమా





## 'పుష్ప 2'తో పెరిగిన రేంజ్

ఒక్క సినిమాతో రాత్రికి రాత్రి స్టార్‌డమ్ రావడం అనేది అరుదుగా జరుగుతూ ఉంటుంది. 'పుష్ప'తో అల్లు అర్జున్ అలాంటి జాక్‌పాట్ కొట్టాడు. ఎందుకంటే పెద్దగా అంచనాల్లేకుండా పాన్ ఇండియా రిలీజ్ చేస్తే దేశవ్యాప్తంగా సెన్సేషన్ సృష్టించింది. ఈ మూవీ దెబ్బకు బన్నీ రేంజే మారిపోయింది. దీంతో సీక్వెల్ విషయంలో అల్లు అర్జున్ రెమ్యునరేషన్ పెంచేశాడట. 'పుష్ప' రాకముందు వరకు అల్లు అర్జున్ గురించి తెలుగు, మలయాళ ప్రేక్షకులకు మాత్రమే తెలుసు. ఎప్పుడైతే ఈ సినిమా రిలీజైందే మొత్తం సీన్ మారిపోయింది. దేశంలో ఎక్కడికెళ్లినా సరే 'తగ్గేదే లే' అనే మ్యానరిజమ్ కామన్ అయిపోయింది. విదేశాల్లోనూ బన్నీ క్రేజ్ ఏ?ర్పడింది. ఈ క్రమంలోనే 'పుష్ప 2'ని భారీ బడ్జెట్ పెట్టి మరీ తీస్తున్నారు. టీజర్ వల్ల హైప్ కూడా బాగానే పెరుగుతోంది. ఈ మధ్య 'పుష్ప 2' సినిమా ఓటీటీ డీల్ కూడా క్లోజ్ అయిందని, దాదాపు రూ.275 కోట్లకు డిజిటల్ హక్కులు అమ్ముడుపోయావని తెలుస్తోంది. దీంతో అల్లు అర్జున్ రెమ్యునరేషన్ కూడా పెంచేశాడట. తొలి పార్ట్ కోసం రూ.100 కోట్ల వరకు తీసుకున్నాడని, ఇప్పుడు సీక్వెల్ కోసం ఏకంగా రూ.150 కోట్లు అందుకోబోతున్నాడని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం దేశంలోనే ఎక్కువ పారితోషికం అందుకునే నటుల్లో రికార్డ్ సృష్టిస్తాడు.



## హీరోని కొట్టడానికి భయమేసింది

మృనాల్ ఠాగూర్.. ఈ అమ్మడు గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఈ మధ్యకాలంలో అయితే ఇండస్ట్రీలో కాస్త గట్టిగానే ఈ హీరోయిన్ పేరు వినిపిస్తుంది. సీతారామం అనే సినిమాతో సెన్సేషనల్ విజయాన్ని దక్కించుకున్న మృనాల్ ఠాగూర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్గా ఎదిగింది అన్న విషయం తెలిసిందే. ఇక టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ఎంతో మంది దర్శకులకు ఈ ముద్దుగుమ్మ మొదటి ఆప్షన్ గా మారిపోయింది. ఇక ప్రస్తుతం వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్గా కొనసాగుతుంది మృనాల్ ఠాగూర్. మొన్నటికి మొన్న అటు న్యాచురల్ స్టార్నాని సరసన హాయ్ నాన్న అనే సినిమాలో నటించిన మృనాల్ ఠాగూర్ మంచి విజయాలు సొంతం చేసుకుంది. అదే సమయంలో ఇక ఇటీవల విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ అనే మూవీలో నటించి.. తన అంతం అభినయంతో ఆకట్టుకుంది. ఇక ఈ మూవీ కూడా మంచి విజయాన్ని సాధించింది అన్న విషయం తెలిసిందే. అయితే కేవలం సౌత్ ఇండస్ట్రీలోనే కాదు అటు బాలీవుడ్ లో కూడా వరుసగా అవకాశాలు అందుకుంటుంది ఈ హీరోయిన్. అయితే నాని హీరోగా నటించిన జెర్సీమూవీహిందీ రీమేక్ లో షాహిద్ కపూర్ సరసన నటించి సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకుంది మృనాల్ ఠాగూర్.




## సుహాస్‌కు సూపర్‌క్రేజ్.. పుష్ప 2 డైరెక్టర్ సపోర్ట్

టాలీవుడ్ యువ హీరో సుహాస్ క్రేజ్ రోజురోజుకీ పెరిగిపోతుంది. ఎంతలా అంటే టాప్ బ్యానర్లు, టాప్ డైరెక్టర్లు సైతం ముందుకొచ్చి ప్రమోట్ చేసేంతగా. సుహాస్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ప్రసన్నవదనం అర్జున్ వైకే డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ మే 3న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇవాళ దసపల్లా కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఈవెంట్‌కు పుష్ప ది రైజ్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన స్టార్ డైరెక్టర్ సుకుమార్ ముఖ్యఅతిథిగా రాబోతున్నారు. ఈ వార్తతో సుహాస్ క్రేజ్ చాలా పెరిగిపోయిందని సంబరపడిపోతున్నారు మూవీ లవర్స్. కాగా సలార్ ఫ్రాంఛైజీని తెరకెక్కిస్తున్న హొంబలే ఫిలిమ్స్ బ్యానర్ సుహాస్ సినిమా పంపిణీ హక్కులు కొనుగోలు చేసిందని ఇప్పటికే ఓ న్యూస్ హాట్ టాపిక్‌గా మారింది. కర్ణాటక ప్రాంత పంపిణీ హక్కులను హొంబలే ఫిలిమ్స్ సొంతం చేసుకుంది. ఖతెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని %వీవ్ష్రతీఱ వీశీజఱవ ఱఱర్‌తీఱఎఔశీతీం ూూ% పంపిణీ చేస్తోంది. మొత్తానికి టాప్ బ్యానర్లు సైతం ముందుకొచ్చి సినిమాలు కొనే స్థాయికి వచ్చాడంటే సుహాస్ ఫీవర్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ చిత్రంలో పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్, నందు, వివా హర్ష, నితిన్ ప్రసన్న, సాయి శ్వేత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని మణికంఠ, ప్రసాద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. విజయ్ బల్గానిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు.

## ఆ పాత్ర కోసం కేజీఎఫ్ హీరో సాహసం!

బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిస్తోన్న చిత్రం రామాయణం. ఈ చిత్ర షూటింగ్ ఇటీవలే మొదలైంది. ఈ చిత్రంలో రణ్‌బీర్‌కపూర్, సాయిపల్లవి నటిస్తున్నారు. ఈ చిత్రంలో రావణుడి పాత్రలో కేజీఎఫ్ స్టార్ యశ్ కనిపించనున్నారు. దీంతో ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా యశ్‌కి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ తెగ వైరలవుతోంది. ఈ సినిమాలో రావణుడి పాత్ర కోసం యశ్ ఇప్పటికే కసరత్తులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆ పాత్ర కోసం ఏకంగా 15 కిలోల బరువు పెరగనున్నట్లు తాజా సమాచారం. దానికోసం ఇప్పటికే కసరత్తులు మొదలు పెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. నితీశ్ తివారీ రామాయణంలో యశ్ భారీ పర్సనాలిటీతో కనిపించనున్నారు. ఈ మూవీ తర్వాత కేజీఎఫ్–3లో యశ్ నటించనున్నారు. ప్రస్తుతం టాక్సిక్ చిత్రంలో నటిస్తోన్న యశ్.. ఆ సినిమా పూర్తయ్యాకే రామాయణం సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. కాగా.. రామాయణం షూటింగ్ ఏప్రిల్‌లో ముంబైలో ప్రారంభమైంది. ఈ మూవీ కోసం దర్శకుడు నితీష్ తివారీ ముంబయి నగర శివార్లలో భారీ సెట్‌ను నిర్మించారు. ఈ చిత్రంలో సాయి పల్లవి సీత పాత్రలో కనిపించనుండగా.. హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తారని సమాచారం.






## శివశక్తిగా తమన్నా

సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమః శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

# రైల్వే జోన్ సంగతి ఏమైంది?

-మొదటి పేజి తరువాయి

పదవుల్లో ఉన్నవాళ్లు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని, మాట్లాడే ప్రతీ మాటకు నిబద్ధత ఉండాలని ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏపీ పరిస్థితులపై కేంద్ర మంత్రి పియూష్ గోయాల్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం మీడియా ముఖంగా మంత్రి బొత్స ఖండించారు.

కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సరికాదు. పియూష్ గోయల్ ఏది పడితే అది మాట్లాడుతున్నారు. విద్యాశాఖపై వస్తున్న కథనాలు నిరూపించాలి. నిజం లేదు గనుకే తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు అని బొత్స కౌంటర్ ఇచ్చారు. కొన్ని పత్రికలు దురుద్దేశంతో తప్పుడు కథనాలు రాసి ప్రజలను నమ్మించాలని చూస్తున్నాయి. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి. రాష్ట్రంలో ఏ ఒక్క అధ్యాపకుడు అయినా విద్యాశాఖ మంత్రిగా ఉన్న నాపై వేలు ఎత్తి చూపించగలరా?. అసలు విద్యాశాఖ లో అవినీతి జరిగిందని చెప్పగలరా?..

.. ఎటువంటి కార్యక్రమం తీసుకొచ్చినా ఉపాధ్యాయ సంఘాలతో మాట్లాడి చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో రికార్డ్ శాతం ఫలితాలు వచ్చాయి. ఎక్కడా చిన్నపాటి పొరపాటు కూడా లేకుండా పరీక్షలు నిర్వహించాం. రాష్ట్రంలో ఉపాధ్యాయులు చాలా బాధ్యతగా ఉన్నారు. బావి భారత నిర్మాణానికి ఉపాధ్యాయులు కష్టపడుతున్నారు. అందుకే 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయి

### రైల్వే జోన్ సంగతి ఏమైంది?

పియుష్ గోయల్ గురివింద గింజలా మాట్లాడుతున్నారు. 2014లో ఏపీలో ఓ దద్దమ్మ ముఖ్యమంత్రిగా(చంద్రబాబును



ఉద్దేశిస్తూ..) ఉన్నారు. అప్పుడు కూటమిలో వీరంతా ఉన్నారు. అప్పుడు రైల్వే మంత్రిగా ఉండి పియుష్ గోయల్ ఎందుకు రైల్వే జోన్ ఇవ్వలేదు?. రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అడ్డంకులు అన్నీ తొలగించి రైల్వే జోన్ కోసం భూములు అప్పగించాం అని మంత్రి బొత్స గుర్తుచేశారు. 2014-19 మధ్య కేంద్రంలో ఉంది సింగిల్ ఇంజిన్ ప్రభుత్వమా?.. మధ్యలో ఒక ఇంజిన్ పని చేసిందా? మరో ఇంజిన్ రిపేర్ అయ్యిందా? అని మంత్రి బొత్స ఎద్దేశా చేశారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఎలక్టోరల్ బాండ్స్ లో అతి పెద్ద అవినీతి జరిగింది బీజేపీ హయాంలోనే. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ పని చేస్తుంది. మేలు జరిగే ప్రతీ అంశానికి మద్దతు ఇస్తాం. ఏది చేసినా రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికగా జరిగే కేటాయింపు. దళితుల రిజర్వేషన్లు తగ్గించాలని చూస్తే బీజేపీ మట్టి కొట్టుకుపోతుంది..

..మంత్రి పదవుల్లో ఉన్నప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. మాట్లాడే ప్రతీ మాటకు నిబద్ధత ఉండాలి. పియుష్ గోయల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ఇకపై మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని ఆయన్ని కోరుతున్నా అని మంత్రి బొత్స అన్నారు.

### కేంద్రంలో అలాంటి ప్రభుత్వం రావాలి

కేంద్రంలో మాపై ఆధారపడే పార్టీ రావాలని కోరుకుంటున్నాం. అలా వస్తే రాష్ట్రానికి రావాల్సిన ఇంకా కొన్ని ప్రయోజనాలు కోసం మాట్లాడవచ్చు. అది మా స్వార్థం. ప్రస్తుతం మనం అడిగితే పనులు అయ్యే పరిస్థితి కేంద్రంలో లేదు. కేంద్రం అన్నీ రాజకీయ కోణంలో ఆలోచిస్తుంది. అందుకే మనపై ఆధారపడే ప్రభుత్వం రావాలి..

### అందుకే కన్నీళ్లొచ్చాయ్

షర్మిల మొన్నటి దాకా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెల్లి. కానీ, నిన్నటి నుంచి ప్రత్యర్థి పార్టీ వ్యక్తి. వారి పార్టీ విధానాలు వారివి. అది వాళ్ల ఇష్టం. చావుకి పుట్టుకకి సంబంధాలు ఉంటాయి. కానీ మిగతా వాటికి ఎందుకు ఉంటాయి?. మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ నన్ను తండ్రితో పోల్చినప్పుడు వైఎస్సార్ గుర్తొచ్చారు. సీఎం జగన్ నా పేరు పిలవగానే.. జనం కూడా బాగా స్పందించారు. అందుకే భావోద్వేగానికి గురయ్యా.

# ఎవరిని వదలం!

-మొదటి పేజి తరువాయి

మీకు కోనసీమ ఉంది... మాకు అంత అభివృద్ధి చెందిన ప్రాంతం లేదు అని ఆ తెలంగాణ నేతలు చెప్పేవారు. కానీ పక్కనే గోదావరి ప్రవహిస్తున్నప్పటికీ గోదావరి జిల్లాల్లో తాగునీటి సమస్య ఉంది. ముఖ్యంగా కోనసీమ రైతాంగం క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి వచ్చింది. జనసేన-టీడీపీ-బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చాక రైతాంగం కోసం ఎంత బలంగా నిలబడుతుందో మీరే చూస్తారు.

రైతుల గురించి, రైతుల కష్టాలు, సమస్యల గురించి తెలియని అనంతబాబుకు వ్యవసాయ సహకార సంస్థకు చైర్మన్ పదవి ఇచ్చారు. అనంతబాబు అనే వ్యక్తి గురించి మీకు తెలుసు... తనకింద పనిచేసే దళిత డ్రైవర్ ను చంపేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి. ఇద్దరు వ్యక్తులు కొట్టుకుంటేనే పోలీసులు కేసులు పెడతారు, జగన్ పై గులకరాయి విసిరితే ఓ కుర్రాడ్ని పట్టుకున్నారు. కానీ ఒక దళిత కులానికి చెందిన డ్రైవర్ ను ఎమ్మెల్సీ చంపేసి డోర్ డెలివరీ చేస్తే అతీగతీలేదు. ఇప్పుడదే ఎమ్మెల్సీ రోడ్డుపైకి వచ్చి వైసీపీకి ఓట్లు వేయాలని అడుగుతున్నాడు.

అంబేద్కర్ వంటి మహనీయుడి పేరు కోనసీమ జిల్లాకు పెడితే ఎవరికి అభ్యంతరం ఉంటుంది? కానీ కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ యత్నిస్తోంది. వ్యక్తుల మధ్య గొడవలు కులాల మధ్య గొడవలు అయిపోతున్నాయి. పక్కనే ఉన్న రామచంద్రాపురంలో తోట త్రిమూర్తులు, పిల్లి సుభాష్ చంద్రబోస్ మధ్య గొడవలు ఇలాగే కులాల మధ్య గొడవగా మారాయి. విజయవాడలో రంగా గారికి, దేవినేని నెహ్రూ గారికి గొడవ కులాల మధ్య గొడవలుగా మారాయి. సమాజంలో ఒక కులం లేకుండా మరో కులం పనిచేయలేదు. రాష్ట్రంలో దుష్టపరిపాలనకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. నేను వకీల్ సాబ్ అనే సినిమా చేశాను. నేను ఏ రోజూ డబ్బు కోసం వెంపర్లాడలేదు. నేనొచ్చి వీళ్ల కాళ్లు పట్టుకోవాలంట... అన్నా, జగనన్నా... మీరు కొంచెం కనికరిస్తే నా సినిమాకు డబ్బులు వస్తాయి అని బతిమాలుకోవాలంట! నేను ఒకటే చెప్పా... సినిమా మొత్తం యూట్యూబ్ లో ఫ్రీగా వదిలేస్తాను అని చెప్పా. ఎందుకంటే, ఆత్మగౌరవం అనేది చాలా ముఖ్యం.

ఆత్మగౌరవం కోసం ప్రాణాలు వదిలేసుకుంటాం కానీ... ఎర్రచందనం చెట్లను నరికేవాళ్ల దగ్గర, కులాల మధ్య చిచ్చుపెట్టే వాళ్ల దగ్గర, మెగాస్టార్ చిరంజీవి గారిని తీసుకువచ్చి సీఎం టేబుల్ ముందు కూర్చోబెట్టే వారికి మేం లొంగం. జగన్ ఒకటి గుర్తుపెట్టుకో... ఇది 2009 కాదు... ఇది 2024. తెగించి రాజకీయాల్లోకి వచ్చాం.

నాకోసం 40 మంది ఎర్రచందనం స్మగ్లర్లను పిఠాపురం, గోదావరి జిల్లాల్లో దింపారట. ఒకటే చెబుతున్నా... నేను పవన్ కల్యాణ్ ని... ఇలాంటి వాటికి భయపడేవాడ్ని కాను. నాకు అసలు భయాలు ఉండవు... ఒకటే జీవితం. జగన్ లాంటి గూండాలకు, పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి వంటి దోపిడీదారులకు భయపడం.

ఓసారి ఢిల్లీలో కేంద్రమంత్రి ఇంట పెళ్లికి వెళితే మిథున్ రెడ్డి నాతో మాట్లాడాడు. పీలేరు, చిత్తూరు ప్రాంతాల్లో బయటి



నుంచి ఎవరినీ జోక్యం చేసుకోనివ్వబోమని చెప్పాడు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడితే సహించబోమని, తాము ఎవరి జోలికి వెళ్లబోమని మిథున్ రెడ్డి స్పష్టం చేశాడు.

నేను ఒకటే అడుగుతున్నా... వారిని ఎవరూ ప్రశ్నించకూడదా? వారు మాత్రం వచ్చి ప్రతి జిల్లాలో వేలు పెడుతుంటారు. మిథున్ రెడ్డి వచ్చి గోదావరి జిల్లాల్లో వేలు పెట్టొచ్చు... మనం మాత్రం వారి ప్రాంతాలకు వెళ్లి మాట్లాడకూడదు. నేను మిథున్ రెడ్డికి, పెద్దిరెడ్డికి, జగన్ కు ఒకటే చెబుతున్నా... ఇక్కడుంది జనసేన... మీకు భయపడే పార్టీ కాదు. మీరు ఒక చెయ్యి ఎత్తితే మేం లక్ష చేతులు ఎత్తుతాం" అంటూ పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

### వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఉండదని వెల్లడి

వైసీపీ మరోసారి గెలిస్తే రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ ఉండదని జనసేనాని పవన్ కల్యాణ్ అన్నారు. కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురంలో వారాహి విజయభేరి సభకు పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. సొంతచెల్లెలు వేసుకున్న బట్టలపైనే కామెంట్లు చేసే దిగజారుడు వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అని ఘాటుగా విమర్శించారు. "చెల్లెలి బట్టలను ఎవరైనా చూస్తారా? ఫలానా రంగు దుస్తులు వేసుకుంటే ఎవరైనా, ఏమైనా అంటామా? గ్రీన్ కలర్ పై ద్వేషం ఉంటే పచ్చని చెట్లను చూడడం మానేస్తామా? పసుపు రంగు చొక్కాలపై కోపంతో బంతిపూల దండలను దేవుళ్లకు, విగ్రహాలకు వేయడం మానేస్తామా? ఎవరు ఏ బట్టలు వేసుకుంటే ఏంటి? ఇతడు ఎంత దిగజారుడు వ్యక్తి అంటే... మా ఇంట్లో నా భార్యను అన్నాడు, చంద్రబాబు గారి భార్యను అన్నాడు, నా వ్యక్తిగత జీవితాన్ని తిట్టాడు... ఇవాళ ఇంకా దిగజారిపోయి సొంత చెల్లెల్ని తిడుతున్నాడు. వివేకా కూతుర్ని తిడుతున్నాడు" అంటూ పవన్ మండిపడ్డారు.

### రాజోలు ఎమ్మెల్యే రాపాకపై పవన్ కల్యాణ్ ఫైర్

రాజోలు సిట్టింగ్ ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ పై జనసేనాని పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇవాళ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురంలో వారాహి విజయభేరి సభలో పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ, ఎమ్మెల్యే రాపాక అవినీతి అంటూ ప్రత్యేకంగా ప్రస్తావించారు. పేదలకు సెంటు ఇళ్ల పట్టాల విషయంలో వేల కోట్ల అవినీతి జరిగిందని, అందులో రాపాకకు కూడా చిన్నపాటి వాటా ఉందని ఆరోపించారు. పేదలక ఇళ్లు కట్టలేని ఈ ఎమ్మెల్యే మలికిపురం మండలం కత్తిమండలో ఐదు ఎకరాల్లో భవనం కట్టుకున్నాడని పవన్ కల్యాణ్ విమర్శించారు. మన ఓట్లపై గెలిచి ప్రజలకు ద్రోహం చేశాడని మండిపడ్డారు.

ఇసుకను బెదిరించి తీసుకున్నారని, ఇనుమును కూడా వ్యాపారుల నుంచి బెదిరించి తీసుకున్నారని ఆరోపించారు. ప్రైవేటు స్థలంలో ప్రభుత్వ నిధులతో ఇల్లు కట్టుకున్న వ్యక్తి రాజోలు ఎమ్మెల్యే అంటూ పవన్ ధ్వజమెత్తారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఇప్పటివరకు దానిపై ఒక్క కూడా మాట్లాడలేదని అన్నారు. సఖినేటిపల్లిలో ఫైర్ స్టేషన్ కావాలని 2019లో అడిగిన రాపాక, జగన్ పంచన చేరేసరికి ఆ విషయం మర్చిపోయారు అంటూ విమర్శించారు. మలికిపురంలో దాతలు ఇచ్చిన భూములతో ఓ కాలేజీ ఉందని, దానిపై అధికార వైసీపీ నేతల కన్ను పడిందని అన్నారు. ఆ భూముల విలువ రూ.500 కోట్లు అని, అందుకే ఒక్కొక్క లెక్చరర్ ను బదిలీ చేసి బలవంతంగా పంపించేసి భూములను దోచేసే ప్రయత్నం చేస్తున్నారని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. వైసీపీ నేతలకు ఒకటే చెబుతున్నా... మరో 18 రోజుల తర్వాత మేం గెలుస్తున్నాం... ఒక్కొక్క అవినీతిపరుడ్ని మేం బయటికి లాక్కొచ్చి జరిమానా కట్టేలా చేస్తాం అని హెచ్చరించారు.

## అంతు పట్టని కిరణ్ వ్యూహం...

**తిరుపతి :** మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ధైర్యం ఏంటి? రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి ఆయన గట్టెక్కగలరా? ఆయన ఏరి కోరి అక్కడే బరిలో దిగారు ఎందుకు? తప్పనిసరి పరిస్థితుల్లో పోటీ చేస్తున్నారా? లేకుంటే చిరకాల ప్రత్యర్థిని మట్టి కరిపించాలని చూస్తున్నారా? ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఉమ్మడి రాష్ట్రానికి మూడు సంవత్సరాల సీఎం గా పని చేసిన నేత.. ఇప్పుడు ఎంపీగా బరిలో దిగడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రి కావాలనుకుంటున్నారా? లేకుంటే పెద్దిరెడ్డి ఆధిపత్యానికి గండి కొట్టాలని చూస్తున్నారా? అన్నది తెలియాల్సి ఉంది. చిత్తూరు జిల్లాలో నల్లారి అమర్నాథ్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయంగా విభేదాలు ఉన్నాయి. ఈ రెండు కుటుంబాలు పీలేరు కేంద్రంగా చేసుకొని రాజకీయాలు నడిపాయి. ఈ రెండు కుటుంబాలు ఒకే పార్టీలో ఉన్నా.. వీరికి అస్సలు పడేది కాదు. ఉమ్మడి రాష్ట్రంలో అనూహ్యంగా కిరణ్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కింది. వైసీపీలో చేరిన పెద్దిరెడ్డి కుటుంబం రాయలసీమలో పట్టు బిగించింది. పెద్దిరెడ్డి సోదరుడు, కుమారుడు చట్టసభలకు హాజరయ్యారు. అటు జగన్ సైతం ఫుల్ పవర్స్ ఇచ్చి పెద్దిరెడ్డిని శక్తివంతుడిగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తరువాత కిరణ్ కుమార్ రెడ్డి కొద్దిరోజులపాటు రాజకీయాలకు దూరమయ్యారు. బిజెపిలో చేరి ఇప్పుడు రాజంపేట అభ్యర్థిగా మారారు. అయితే రాజంపేట సీటును తీసుకోవడం వెనుక వ్యూహం ఏమిటన్నది తెలియాల్సి ఉంది. నాలుగు దశాబ్దాల రాజంపేట పార్లమెంట్ స్థానం చరిత్రను గమనిస్తే.. 13 సార్లు ఎన్నికలు జరిగాయి. అందులో తొమ్మిది సార్లు కాంగ్రెస్ విజయం సాధించింది. గత రెండు ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి మిథున్ రెడ్డి గెలుపు పొందుతూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మాత్రం 1999లో మాత్రమే గెలిచింది. పొత్తులో భాగంగా అటువంటి సీటును కిరణ్ కుమార్ రెడ్డి తీసుకోవడం సాహసమనే చెప్పాలి. రాజంపేట పార్లమెంట్ స్థానం పరిధిలో పుంగనూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి, రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఈ ఏడింట వైసిపి స్వీప్ చేసింది. ఎంపీ స్థానంలో అయితే మిథున్ రెడ్డి 2.70 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అటువంటి నియోజకవర్గంలో కిరణ్ కుమార్ రెడ్డి ఏ ధైర్యంతో పోటీ చేస్తున్నారో తెలియడం లేదు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో ఈ నియోజకవర్గాలకు కిరణ్ పెద్ద ఎత్తున నిధులు సమకూర్చారు. పైగా వైసీపీలో ఉన్న కీలక నేతలంతా.. అప్పట్లో కిరణ్ కుమార్ రెడ్డి అనుచరులే. ప్రస్తుతం ఈ జిల్లాతో పాటు రాయలసీమను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాసిస్తున్నారు. అది మింగుడు పడని చాలామంది నాయకులు కిరణ్ కు సహకారం అందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కిరణ్ గెలిస్తే మాత్రం కేంద్రంలో మంత్రి పదవి ఖాయంగా తెలుస్తోంది. ఆ ఒప్పందంతోనే కిరణ్ రాజంపేట నుంచి పోటీ చేస్తున్నట్లు సమాచారం.

## నమ్మి గెలిపిస్తే జగన్ నట్టేట ముంచారు



-మొదటి పేజి తరువాయి

భవిష్యత్ గురించి జగన్ ఆలోచించడంలేదన్నారు. సీఎం అయ్యాక ప్రత్యేక హోదా విషయాన్ని మరిచిపోయారని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఎంత ముఖ్యమో సీఎంకు తెలియదా.. తెలిసీ ఎలా మరిచిపోయారని ఆమె ప్రశ్నించారు. పరిపాలనా సౌలభ్యం కోసం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామని వైసీపీ చీఫ్, ముఖ్యమంత్రి హోదాలో హామీ ఇచ్చారని షర్మిల గుర్తుచేశారు. ఐదేళ్లు గడిచినా ఒక్క రాజధానిని కూడా ఏర్పాటు చేయలేదని, రాష్ట్ర రాజధాని ఏదంటే జవాబివ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులంతా అప్పులపాలయ్యారని షర్మిల ఆరోపించారు. ధరల స్థిరీకరణ కోసం రూ.3 వేల కోట్లతో నిధి ఏర్పాటు చేస్తానని జగన్ హామీ ఇచ్చారని, ఆ హామీ ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. కనీసం ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ. 3 వేల కోట్లు పక్కన పెట్టారా? పంట నష్టపోయిన రైతులను ఆదుకున్నారా? సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ ఎక్కడ? అంటూ ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. ఇచ్చిన హామీలను మరచి, రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించని సీఎం జగన్ కు మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో సరైన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## వైసీపీ మ్యానిఫెస్టోకు అంతా సిద్ధం



-మొదటి పేజి తరువాయి

లక్ష్యాలను మేనిఫెస్టోగా తయారు చేసి ప్రజలకు తెలియజేయనున్నారు. గతంలో కంటే మెరుగైన విధంగా మేనిఫెస్టో రూపొందిస్తున్నట్లు సమాచారం. 2019-2024 మధ్య పొందిన లబ్ధిని మరింత పెంచేలా కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే గతంలో లాగానే మహిళలకు, యువతకు, రైతులకు ఇలా అన్ని వర్గాల వారికి గతంలో కంటే మరింత ఎక్కువ మేలు జరిగేలా రూపొందించనున్నట్లు సమాచారం. బడుగు బలహీన వర్గాలకు మరింత సంక్షేమం అందించడమే లక్ష్యంలా కనిపిస్తోంది. అయితే మొన్నటి ప్రచారంలో కూడా తాను అమలు చేయలేని హామీలను మేనిఫెస్టోలో ఉంచనని స్పష్టం చేశారు సీఎం జగన్. తమ పరిధికిలోపడి చేయదగినవి, ప్రజా ప్రయోజనం కలిగే వాటిని మాత్రమే మేనిఫెస్టోలో ఉంచనున్నట్లు తెలిపారు. జగన్ చెప్పాడంటే చేస్తాడంటే అనే నినాదాన్ని కూడా గతంలో జరిగిన బహిరంగ సభల్లో చెప్పారు. మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంలా భావిస్తున్నట్లు కూడా వివరించారు. ఏది ఏమైనా గత కొన్ని రోజులుగా మేనిఫెస్టో కోసం ఎదురు చూస్తున్న వారికి గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఇప్పటికే టీడీపీ సూపర్ 6 పేరుతో అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలను గురించి ప్రజా గళం సభలో వివరించారు. అయితే వైసీపీ మేనిఫెస్టో ఇందుకు భిన్నంగా ఉంటుందా.. లేక గతంలో లాగానే ఉంటుందా అన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

## జగన్ కోసం రంగంలోకి భారతి

**కడప :** వైసీపీకి ఇప్పుడు జగన్ ఒక్కరే స్టార్ క్యాంపెయినర్. గత ఎన్నికల మాదిరిగా సినీ నటులు లేరు. కుటుంబ సభ్యులు అంతకంటే కనిపించడం లేదు. అందుకే జగన్ ఇప్పుడు ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఒక్కరే ప్రచార బాధ్యతలను చూస్తున్నారు. జగన్ కు అంతకుమించి అవకాశం కూడా కనిపించడం లేదని తెలుస్తోంది. ఈ ఎన్నికలు గతం కంటే భిన్నం. గత ఎన్నికలకు ముందు దాదాపు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు జగన్. కానీ ఈసారి అటువంటి యాత్రలకు అవకాశం లేదు. పోనీ తన తరుపున చెల్లెలు షర్మిల, తల్లి విజయమ్మ కూడా ఇప్పుడు లేరు. అందుకే ఈసారి జగన్ బలమైన నిర్ణయానికి వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా జగన్ పర్యటనలు చేయాల్సి ఉండడంతో.. పులివెందుల బాధ్యతను సతీమణి వైయస్ భారతికి అప్పగించాలని జగన్ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు పులివెందులలో జగన్ ప్రచారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. కార్యక్రమానికి హాజరైన భారతి వారం రోజుల పాటు పులివెందులలో ఉండి ప్రచారం చేయనున్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య అంశాన్ని ప్రస్తావిస్తూ షర్మిల తో పాటు సునీత ఉక్కిరిబిక్కిరి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటువంటి సమయంలో పులివెందుల ప్రచార బాధ్యతలు తీసుకుంటున్న భారతి ఎలా రిప్లై ఇస్తారో చూడాలి. అయితే ఆమె పార్టీ శ్రేణులతో సమన్వయానికే పరిమితం అవుతారన్న టాక్ కూడా ఉంది. గత ఎన్నికల్లో భారతి ప్రచారం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా పారిశ్రామికవేత్తగా కూడా రాణిస్తున్నారు. సొంత మీడియా బాధ్యతలను ఆమె చూస్తున్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆమె తాడేపల్లి లోనే ఉంటూ జగన్ బాగోగులు చూసుకుంటున్నారు. పులివెందులలో ఇప్పటికే జగన్ తరుపున ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు జగన్ నామినేషన్ దాఖలు చేయడంతో పాటు సభలో పాల్గొనడం ద్వారా మలి విడత ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు అయింది. మరోవైపు జగన్ సతీమణి భారతి పులివెందులలో వారం రోజులు పాటు ఇంటింటా ప్రచారం చేయనున్నారు. కాగా పులివెందుల సభలో జగన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. పులివెందుల కల్చర్, కడప కల్చర్, రాయలసీమ కల్చర్ అంటూ వేలెత్తి చూపించే కార్యక్రమం చేస్తున్నారని జగన్ గుర్తు చేశారు. అది నిజమేనని.. మంచి చేయడం మన కల్చర్.. మంచి మనసు మన కల్చర్.. మాట తప్పకపోవడం మన కల్చర్.. బెదిరింపులకు లొంగక పోవడం మన కల్చర్ అంటూ జగన్ చెప్పుకొచ్చారు. పులివెందులను ఈ రాష్ట్రం పువ్వుల్లో పెట్టుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అందుకే ఒక వైయస్సార్, ఒక జగన్ ను ఈ రాష్ట్ర ప్రజానీకం అభిమానించిన విషయాన్ని ప్రస్తావించారు. జగన్ తన సోదరి షర్మిలకు ఇచ్చి పడేశారు. ఆమె పేరు ప్రస్తావించకుండానే విమర్శనాస్త్రాలు సంధించారు. రాజశేఖర్ రెడ్డి మీద కుట్రలు, కుతంత్రాలు చేసిన.. ఆయన శత్రువులతో పసుపు చీర కట్టుకొని.. వారి ఇళ్లకు వెళ్లి.. వారికి మోకరిల్లి.. వారి కుట్రలో భాగమై.. వారి స్క్రిప్టులను చదివి వినిపిస్తున్న వీరా వైయస్సార్ అభిమానులు అంటూ షర్మిలపై తీవ్రస్థాయిలో జగన్ విరుచుకుపడ్డారు. పనిలో పనిగా బాబాయ్ వివేక హత్య కేసు గురించి కూడా ప్రస్తావించారు. వివేకాకు రెండో వివాహం, సంతానం ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎవరు ఫోన్ చేస్తే అవినాష్ వెళ్ళాడో గుర్తించాలన్నారు. వైయస్సార్ ఎవరి మీద పోరాటం చేశారో.. వారితోనే తన చెల్లెళ్లు చేతులు కలిపారని.. అవినాష్ రెడ్డి చిన్నపిల్లాడు అని జగన్ వెనుకేసుకు రావడం విశేషం. జగన్కు మద్దతుగా గత ఎన్నికల్లో పులివెందులలో భారతీ ఇంటింటా ప్రచారం చేశారు. అప్పట్లో ప్రజలను ఆకట్టుకోవడంలో భారతి సక్సెస్ అయ్యారు. అందుకే ఈసారి రాష్ట్రవ్యాప్తంగా భారతితో పర్యటనలు చేయించాలని జగన్ భావించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.